అక్టోబర్ 2న ప్రారంభమయ్యే స్వచ్ఛతా హి సేవలో ప్రజలు భారీగా పాల్గొనండి



16లో.. మంత్రి ఎర్రబెల్లి


# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

ఆదివారం17, సెప్టెంబర్ , 2023 16 పేజీలు


# వీరులత్యాగాలకు సమాధులే

# సజీవ సాక్ష్యం





2 లో..

చరిత్ర పుటల్లో చెరగని సంతకంలా అమరుల త్యాగాలు

చితిలో కాలుతూ విప్లవాన్ని రగిలించిన వీరులు

నిజాం నిరంకుశత్వంపై నిప్పురవ్వలై లేచిన సాయుధ పోరాట యోధులు

బయ్యారంలో40మంది

సంకీసలో 16మంది

నిజాం తూటాలకు అశువులు బాశారు

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్ : తడి ఆరని రక్తపు చారల గుర్తులు తెలంగాణ సాయుధ పోరాటంలో అమరల త్యాగాలను అడుగడుగున గుర్తుచేస్తూనే ఉన్నాయి.రాక్షస నిజాంపాలనపై అగ్గిపిడుగులై విరుచుకుపడి పుట్టిన గడ్డకోసం ప్రాణత్యాగాలకు సైతం వెరవని వీరుల బలి దానాలకు సమాధులే సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి . ఉపిరితో ఉండగానే మండే మంటల్లో సైతం అగ్నికణాలై ఉద్యమానికి వన్నెలద్దిన అమరుల త్యాగం నేటి పాలకులకు పట్టకపోయినా చరిత్రపుటల్లో మాత్రం చెరగని ముద్రగానే నిలిచింది.

# పట్టే పట్టనట్లు

## గజిబిజి గందరగోళం

FLAG HOISTION IN ALL SCHOOLS TOMORROW
రేపు రాష్ట్ర ప్రభుత్వము **రాష్ట్రసమైక్యత దినోత్సవాలు** అధికారికంగా జరుపుతున్నది.
ఈ సందర్భంగా అన్ని మేనేజ్మెంట్లు చెందిన పాఠశాలల్లో(GOVT/ LB & TSMS/KGBV/URS) రేపు(17.09.2023) ఉదయము 8.00 a m గంటలకు తప్పకుండా జాతీయ జెండా ఎగురవేసి జండా వందన కార్యక్రమాన్ని ఘనంగా జరపాలని ఆదేశించినైనది.
- DEO JANGAON

2లో..

జనగామ ప్రభాతవార్త ప్రతినిధి: జనగామ జిల్లా విద్యాశాఖ అధికారుల తీరు పలువురు ఉపాధ్యాయులను విస్మయానికి అయోమయానికి గురిచేసింది ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ సమైక్య దినోత్సవానికి సంబంధించిన ఉత్తర్వులను డీఈవో అధికారికంగా జారీ చేయలేదు. ఈ విషయాన్ని వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్ పంపించినట్లు తెలుస్తుంది రేపు ఉదయం 8గం॥లకు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలి

హన్మకొండ, ప్రభాతవార్త: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఈ నెల 19వ తేదీ వరకు ఓటరు నమోదు చేసుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

16లో..

## కాలుష్యాన్ని నివారించేందుకు

## మట్టి విగ్రహాలనే నిలపాలి

జిల్లా కలెక్టర్ శశాంక



16లో..

# వీరులత్యాగాలకు సమాదులే సజీవసాక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

నైజాం నిరంకుశపాలనపై బందూకులు ఎక్కిపెట్టియుద్దబేరి మోగించిన బయ్యారం గడ్డ, జాతీయ సమైక్యతపేరుతో తెలంగాణ భ్రుత్వం విమోచనపేరుతో బిజెపి విలీనం పేరుతో కాంగ్రెస్,కమ్యూనిస్టులు తెలంగాణ పోరాటాలు , విద్రోహంపేరుతో విప్లవ కారులు నాటి త్యాగాలను నెమరవేసుకుంటుంన్నారు.నిన్నటిదాక తెలంగాణ రైతాంగ సాయుదపోరాటంలో అశువుల బాసిన వారిత్యాగాలను స్మరించడానికికూడా ముందుకు రానిప్రభుత్వాలు ఇప్పుడుఏకంగా పోటిలు పడి అమరుల త్యాగాలను గుర్తుచేస్తున్నారు.మొత్తానికి అన్ని పార్టీలు గుర్తించడం శుభపరిణామం ,కేంద్రప్రభుత్వమే అదికారికంగా విమోచన దినోత్సం చేస్తుండటంతో బిఅర్ఎస్ ఇరుకపడింది.బిజెపి హిందువుల ఓట్లకోసమే కావచ్చు కాని బిఅర్ఎస్ అదినేత కెసిఅర్ తెలంగాణ ఉద్యమసమయంలో కాంగ్రెస్‌ను చండాడిందు .సెప్టెంబరు 17ను అదికారికంగా విమోచన దినంగా జరపాలని డిమాండ్ చెయ్యడమేగాక తాము అదికారంలోకి వచ్చిన వెంటనే చేస్తామని చెప్పి అదికారంలోకి రాగానే మాటమార్చితెలంగాణ సాయుదపోరులో మృతిచెందినవారిని కనీసం గుర్తుచేసుకోవడానికికూడా సాహసించలేదు.దీనిక కారణం ముస్లీం ఓట్లు దూరమవుతాయనే ఉద్దేశంతోనే చేపట్టలేదనే విమర్శఉంది , బిజెపి వియోచనదినంను అదికారికంగా చేపట్టడంతో ఎక్కడహిందువులకు దూరమవుతానే భమంతో దాని నుండి తప్పించుకోవడం కోసం తెలంగాణ జాతీయసమైక్యత దినోత్సం పేరుతో నామమాత్రంగా చేస్తున్నారు.అయితే గతంలో అదికారంలో ఉన్నప్పుడు పెద్దగా పట్టించుకోని కాంగ్రెస్ ఈ ఎన్నికల సమయంలో ఈసెప్టెంబరు 17ను బారి స్థాయిలో విలీనం పేరుతో నేరుగా సోనియా గాందీనే ఈవిలీన సభకు తీసుకు వస్తున్నారు.ఒకవిదంగా నిజాం వ్యతిరిపోరు, అపై బారతదేశంలో కలవడం దీనికి సంబందించి ఎవ్వరు ఏ పేరుతో జరిపినా అ అమరులను గుర్తుచేసుకునే పరిస్థికి నెట్టబడ్డారు.కమ్యూనిస్టులు మాత్రం నాటి యోదులను స్మరించుకుంటూ అమరులత్యాగాను గుర్తుచేసుకుంటూ వారిఅడుగు జాడలలోనే ముందుకు సాగుతామని అంటున్నారు. యంఐయం మాత్రం తిరంగియాత్రకు పిలుపుఇచ్చింది.1948 సెప్టెంబరు17న సర్ధార్ వల్లబాయ్‌పటేల్ నాయకత్వంలో భారత ప్రభుత్వంలో కలిసి పోవడంతో దీనిని విమోచనగా బిజెపి గుర్తించడంతో ఎక్కడ హిందువుల ఓట్లుపోతాయోననే భయంతో బిఅర్ఎస్ 8ఏండ్లతర్వాత జాతీయసమైక్యత దినోత్సం జరపడానికి అయిష్టంగానే ముందుకువచ్చిందనే విమర్శఉంది .అయితే తెలంగాణ ప్రజలు జాగీర్‌దార్.జమీందార్‌భూస్వామ్యవిదానాలకువ్యతిరేకంగా భూమి భుక్తి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా బానిస సంకెళ్ల నుండి విముక్తికోసం స్వేచ్ఛావాయులు పీల్చుకోవడం కోసం పోరాడిన అనేకమంది నిజాంతుటాలకు బలయ్యారు. నిజాంపాలనుండి విముక్తికోసం,భూమిలేని పేదలుసాయుద పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన పోరులో భూస్వాముల నుండి పేదలకు10లక్ష ఎకరాలు పంచిపెట్టారు.ఈ సమయంలోనే నిజాం తూటాలకు 1500వందలమంది అశువులు బాసారు.10వేల గ్రామాలు కమ్యూనిస్టుల అదీనంలోకి వెళ్లిపోవడమేగాక గ్రామపాలన కూడా నడుస్తున్నది.ఇక నిజాంకమ్యూనిస్టులతో పోరాడే శక్తిలేక పోవడంతో నిజాం ఒకవిదంగా నెహ్రూప్రభుత్వ సహాకారం కోరడం వెంటనే సర్ధార్‌వల్లబాయ్‌పటేల్ రక్తపుచుక్కకూడా నేలపై పడకుండానే సెప్టెంబరు13న వచ్చి 17తేదీవరకు నిజాం నుండి స్వాదీపర్చుకున్నారు.నిజాం సర్కార్ పటేల్‌ముందు శిరసు వంచింది.దీంతో 7వ నిజాం ఉస్మాన్‌అలీఖాన్‌కు గవర్నర్ పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించారు.అయితే కమ్యూనిస్టులు భూస్వాముల నుండి గుంజుకున్న భూములను తిరిగి వల్లబాయ్‌పటేల్ సహాకారంతో భూస్వాములు తిరిగి గ్రామాలకు వచ్చి పేదల అదీనంలో ఉన్న భూములను లాక్కున్నారు.తమ భూములను కాపాడుకోవడం కోసం అదే విదంగా భూస్వాముల అగడాలను నుండి విముక్తి కోసం మరోసారి కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో ప్రజలు తిరగబడితే నెహ్రూసైన్యాలు మిల్ట్రీసైన్యం తుపాకి తూటాలకు 2500మంది బలియైనారు.నిజాం పోరులో 1500వందల మంది చనిపోతే సర్ధార్‌వల్లబాయ్ పటేల్ ముందు నిజాం లొంగి పోయిన తర్వాత చరిత్ర దీనిని కనుమరుగు చెయ్యడం కోసమే ఇనాళ్లు పాలకులు మరుగుపర్చిన సత్యం ఎప్పుడో ఒకసారి వెలుగులోకి రాకమానదు. అయితే తెలంగాణ పోరులో అశువుల బాసిన అమరులకు ఇప్పటికి గుర్తింపు లేదు.ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే 56మంది అశువులు బాసారు.వారి వివరాలు లేవు నేటితరానికి వాళ్లు ఎవరోకూడా తెలియదు .కనీసం వారికి గుర్తుగా స్తూపాలు కూడా లేవు బయ్యారం ఉన్న తెలంగాణ సాయుద పోరాట అమరుల స్తూపం కూడా శిదిలావస్థకు చేరింది.1948లోనే బయ్యారం మండలం చర్లపల్లి గ్రామపంచాయితీ పరిదిలో ఉన్న బండ్లకుంట సమీపంలో కంచరబుచ్చిమల్లు ,దామినేని వెంటేశ్వరరావును నిజాం ఖాకీ మూకలు చుట్టుముట్టి కాల్చిచంపారు.వారి శవాలను బయ్యారం గార్ల ప్రాంతాల్లో ఎడ్లబండ్లకు కట్టి ఊరేగింపుగా తీసుకెళ్తూఎవ్వరైనా నిజాంను వ్యతిరేస్తే వీళ్లకు పట్టిన గతే పడుతుందని హెచ్చరిస్తూ మాకు బానిసలుగానే ఉండాలని ఈ రాక్షస పాలకులు ఇదే మండలంలో బండ్లకుంట జజాఫర్‌బాద్, జగన్నాతండా, బయ్యారం ,చోక్లాతండా గ్రామాలకు చెందిన 40 మందిని కేవలం రెండు రోజుల తేడాతో ప్రజలందరూ చూస్తుండగానే కాల్చిచంపారు. చివరికి దారిలో పోతున్న గొర్రెలకాపర్లను చుట్టపు చూపుగా వచ్చిన వచ్చిన బందువులను కాల్చిచంపిన రాక్షసులు నైజాంపాలకులు ,మహిళలపై అత్యాచారాలు దొరల భూముల్లో వెట్టిచాకిరి చేయించేవారు. 1948జనవరిలోనే 40మంది ప్రజలసాక్షిగా తమ నిండు ప్రాణాలను అర్పించిన విషాదందినం .పంజాబ్‌లోని జలియన్ వాలీబాగ్‌లో 1919ఏప్రిల్ 13న జరిగిన రీతిలోనే బయ్యారం పెరుమాండ్ల సంకీసలో 1948లో జరిగింది.నిజాం రజాకార్లవ్యతిరేకపోరులో




బయ్యారం ప్రాంతంలో తమ ప్రాణాలను అర్పించిన వారిలో బీరవెల్లి లక్ష్మయ్య, సింగరబోయిన గంగయ్య, పోషం లచ్చయ్య, కంబాలచంద్రయ్య, కారంమల్లయ్య, లింగయ్య, ఎర్రయ్య, మాడేపాపయ్య, కారంగాదెయ్య, తాటిబాలయ్య, భూక్యసక్రాం, వేములపల్లిక్రిష్ణ, తాటిమల్లయ్య, పొడుగు లక్ష్మినర్సయ్య, కుంజాముత్తిలింగం, యేపేబాలయ్య, కుంజా జోగయ్య, మాకాల్ల ఎర్రయ్య,పింగిళి చంద్రయ్య, దామినేని వెంటేశ్వరరావు, కంచరబుచ్చిమల్లు అదేవిదంగా పెరుమాండ్లసంకీసలో 16మంది అమరులైనారు.నిజాంతుపాకి తుటాలకు అశువులు బాసిన తర్వాత కూడా అ రాక్షమన సత్వంఉన్న వాళ్లు వరిగడ్డి తెచ్చి అందులో వేసి బతికిఉన్నవారిని కూడాఅందులో వేసి రాక్షస అనందం పొందారు.తూటాలకు బలైనవారిలో మోటమర్రి మట్టయ్య, కూరపాటి సత్తయ్య, గండు ముత్తయ్య, గంద్రాతిరామయ్య, శెట్టి అప్పయ్య, శెట్టి పెదనర్సయ్య, దేశబోయిన వీరవెంకయ్య, బీరెడ్డినర్సయ్య, తెరాల లాలయ్య ,తెరాల గురువయ్య, బుట్టి పిచ్చయ్య, కనకం కిష్టయ్య, శెట్టిచిన నర్సయ్యలతో పాటు 21 మందిని ఊరిచివరలో ఉన్న బందెలదొడ్డి వద్దకు తీసుకుని పోయి బండి చక్రంలా నిలబెట్టి తుపాకులతోకాల్చారు.16మంది కొన ఊపితో ఉన్న వారిని గడ్డిలో కాల్చివేశారు.మిగతా 5గురుఅసిగాయాలతో తప్పుకుని అక్కడి నుండి బైటపడ్డారు.అందులో వరిపెల్లినాగయ్య, మందడిరామయ్య, శెట్టినర్సయ్య, కర్లపాటి భద్రయ్య, గోవర్ధనగిరి వెంకయ్యలు ఉన్నారు. వీరంత కొంతకాలానికి మరణించారు.నిజాం వ్యతిరేక పోరులో మృతి చెందిన వీరుల త్యాగాలను బావితరాలకు గుర్తుండే విదంగా రాష్ట్రరాజదానిలో అమరులపేర్లతో స్తూపం నిర్మంచాలి అదే విదంగా అయా ప్రాంతాలలో చనిపోయిన వారికోసం మండల జిల్లాకేంద్రంలో స్మృతి చిహ్నాలు నిర్మిస్తే చరిత్రలో వారి త్యాగాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి.

# పట్టీ పట్టనట్లు

(మొదటి పేజీ తరువాయి..)

జాతీమ సమైక్య దినోత్సవం జరపాలని శనివారం సాయత్రం 4గం॥లకు వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్ పంపడంతో పలువురు ఉపాధ్యాయులు విస్మయాన్ని వ్యక్తం చేయడంతోపాటు, ఇట్టి విషయాన్ని విద్యార్థులకు ఎలా తెలియజేయాలి అని ఆవదోళన వ్యక్తం చేశారు. అయితే హనుమకొండ, వరంగల్‌కు సంబంధించిన ఉత్తర్వులు అధికారికంగా వెలువడ్డాయి. జనగామ విద్యాశాఖ అధికారుల పనితీరు పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారి రాముని వివరణ కోరగా ఉత్తర్వులు జారీ చేయలేదని మెసేజ్ రూపంలో పంపామని తెలిపారు.





# ఓటరు నమోదుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి

## రాష్ట్ర ఎన్నికల రోల్ అబ్జర్వర్ శ్రీధర్





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
అర్హత కలిగిన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చర్యలు తీసుకుంటు ఓటరు నమోదుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర ఎన్నికల రోల్ అబ్జర్వర్, గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి ఈ.శ్రీధర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసి ఆయన స్పెషల్ సమ్మరి రివిజన్ రెండవ విడత కార్యక్రమంలో భాగంగా ఓటరు ఎన్‌రోల్‌మెంట్‌పై జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఈఆర్వోస్, ఏఈఆర్వో, ఎన్నికల సూపర్‌వైజర్, బూత్‌లెవల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో ఇంటింటికి సర్వే నిర్వహించి ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకొని వారిని గుర్తించి వెంటనే ఓటరు జాబితాలో నమోదు చేయుటకు బూత్‌లెవల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వారిగా అర్హత కలిగిన ఓటరు జాబితాలో లేని వారి వివరాలు సేకరించుటకు వారి తల్లిదండ్రులను, సంరక్షకులను గాని సంప్రదించి ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. అన్ని రాజకీయ పార్టీల సమన్వయంతో ఎన్నికల సిబ్బంది పూర్తి పారదర్శకంగా ఓటరు జాబితా సిద్ధం చేయుటకు కసరత్తు చేయాలని ఓటరు జాబితాలో తప్పులను గుర్తించి మార్పులు, చేర్పులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. బూత్‌లెవల్ అధికారులతో మాట్లాడుతూ ఓటరు నమోదు ప్రక్రియపై తీసుకుంటున్న చర్యల గురించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లా వానయప్తంగా 861పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటరు నమోదు కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే మూడు నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి కళాజాతుల ద్వారా సోషల్‌మీడియా ద్వారా అవగాహన కల్పించడం జిల్లాలో తీసుకుంటున్న చర్యలు స్వీప్ ఆక్టివిటీస్ తదితర చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎలక్షన్‌రోల్ అబ్జర్వర్‌కు ఆయన వివరించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసిని, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గాల ఈఆర్వోస్ మురళీకృష్ణ, రామ్మూర్తి, స్వీప్ నోడల్ ఆఫీసర్ వినోద్‌కుమార్, సీపీవో ఇస్మాయిల్, జిల్లాలోని తహసీల్దార్లు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు న్యాయం చేకూర్చే విధంగా చూడాలి

**భద్రాచలం ప్రభాతవార్త:**
ఏజెన్సీ ఏరియాలో ఆదివాసీ గిరిజనులకు సంబంధించిన భూములు గాని ఏ ఇతర భూమి సమస్యలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు ఆదివాసీ చట్టాలను పకడ్బబందీగా అమలు చేసి నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శనివారం కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివాసీ గిరిజనులకు సంబంధించిన చట్టాలపై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటిఆర్‌ఓఎఫ్‌ఆర్ శ్రీనివాస్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, హెచ్‌ఎంటిసి అశోక్‌కుమార్, సురేష్‌బాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లికొడుకులకు గాయాలు

**మరిపెడ, సెప్టెంబర్16, ప్రభాతవార్త**

కారు బైకు ఢీ కొని తల్లికొడుకులకు తీవ్ర గాయాలైన సంఘటన మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని సాయిబాబా గుడి వద్ద జాతీయ రహదారి 569పై శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని లునావత్‌తండాకు చెందిన లూనావత్ చిన్ని, లూనావత్ రఘు తల్లికొడుకులు పని నిమిత్తం బైక్‌పై మరిపెడ మండలకేంద్రానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో మున్సిపల్ పరిధిలోని సాయిబాబా గుడ వద్ద కారు బైకును డికొట్టింది. ఈ ప్రమాధంలో ఇద్దరి తలలకు బలమైన గాయాలు కాగా క్షతగాత్రులను 108లో మానుకోట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**-బాధితులకు పరామర్శ..**

ప్రమాధవిషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హుటాహుటిన మానుకోట ఏరియా ఆసుపత్రికి వెల్లి క్షతగా త్రులను పరామర్శించారు. ప్రమాధ వివరాలను బందువులను అడిగి తెలుసుకున్నారు. వారి ఆరోగ్య





పరిస్థితిని వైద్యులను ఆరాతీసి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సూచించారు. ఆయన వెంట లూనావత్ తండ సర్పంచ్ నాయకులు ఉన్నారు.

# ప్రిన్సిపాల్‌పై బదిలీ వేటు..



## ప్రిన్సిపాల్ వేదింపులకు అటెండర్ ఆత్మహత్యాయత్నం

**ఇనుగుర్తి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బాలికల సంక్షేమ హాస్టల్‌లో ప్రిన్సిపాల్ వేధింపుల భరింపలేక ఔట్‌సొర్సింగ్ అంటెండర్ స్వరూప విషగుళికలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన శుక్రవారం చోటుకుంది. వివరాల్లోకి వెళితే... సదరు ప్రిన్సిపాల్ ఓవర్ డ్యూటీలు వేయడం, వ్యక్తిగత పనులకు సిబ్బందిని ఉపయోగించుకోవడంతో విసుకచెందిన అప్పటికే అనారోగ్యంతో ఉన్న అటెండర్ సెలవు కావాలని అడిగినప్పటికి ఇవ్వకుండా వత్తిడికి గురిచేయడం లాంటి ప్రిన్సిపాల్ వేదింపులతో సదరు అటెండర్ ఆత్మహత్యయత్నాకి పాల్పడ్డట్లు ప్రిన్సిపాల్‌పై అరోపనలు వస్తున్నాయి. బాదితురాలు కుటుంబ సభ్యులకు విషయం తెలియడంతో వెంటనే తొర్రూరులోని ఓ అస్పత్రిలో చేర్పించి చికిత్సను అందిస్తున్నారు. తమ విదులను నిర్వర్తించాం, కానీ ఎప్పుడు వేదించలేదుః ప్రిన్సిపాల్ విజయలలిత ఔట్‌సొర్సింగ్ అంటెండర్ స్వరూప విషగుళికలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని నాపై చేస్తున్న ఓవర్ డ్యూటీలు వేయడం, వ్యక్తిగత పనులకు సిబ్బందిని ఉపయోగించుకోవడం అనే ఆరోపనలు అవాస్తవం. ఈ విషయంలో నిజనిజాలు తెలుసుకొకుండానే నన్ను ఉన్నట్లుండి సంబందిత అధికారులు భూపాలపల్లి జిల్లా కాటారం హాస్టల్‌కు బదిలి చేస్తున్నట్లు ఉత్తర్వూలు ఈ మేయిల్‌లో ఇవ్వడం బాదకరం.

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ



**ఖానాపురం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు కోడి మహేష్, రాజు తండ్రి కోడి లింగయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి వారి దశ దిన కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు మాజీ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఒక క్వింటా బియ్యం బుధరావుపేట కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుధరావుపేట ఎంపీటీసీ బిక్కి లింగమ్మ మురళీ, ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పొడుపుగంటి మధుసూదన్ రావు, ఖానాపూర్ మండల ప్రచార కార్యదర్శి పులి వెంకన్న, ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ప్రదాన కార్యదర్శి సింగు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లింగిడి వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ గిరగాని నరసయ్య, బుధరావుపేట ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఖమ్మంపాటి యాకన్న, వార్డు మెంబర్స్ నారగాని సమ్మయ్య, గట్ల సుదర్శన్, సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్, కోడి శ్రీనివాస్, ఖాదర్ భాషా, బండి ప్రభాకర్, కత్తెరపెల్లి రాజు, ఉప్పలయ్య, బత్తిని కృష్ణ, కోడి శ్రీశైలం, యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్కె నజీర్, ఎన్ఎస్‌యుఐ బుధరావుపేట అధ్యక్షుడు కుక్కల శంకర్‌పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో పోషణ మహోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

తిమ్మరాయుని పహాడ్ సెక్టార్ పరిధిలోని పాపాయిపేట ధర్మ తండా అమృతండా బోజరు పుల్లయ్య బోడురాములు తండా జిపిల పరిధిలో పోషణ మాసంలో భాగంగా శ్రీమంతాలు అన్నప్రసన్న, అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ ప్రతి తల్లి పోషకాహారం తీసుకోవాలని తల్లి ఆరోగ్యంగా ఉన్నప్పుడే బిడ్డ కూడా ఆరోగ్యంగా జన్మిస్తుందని



తెలియజేశారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితులలో మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత ఎంతో ఉందని ఆహార పలవాట్లను మార్చుకోవాలని తల్లులకు తెలియజేశారు. ప్రతి గర్భిణీ తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్ క్యాల్షియం మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపాయిపేట ఎంపీటీసీ మొగిలి రమాదేవి, సూపర్వైజర్ మంజుల, తల్లులు, అంగన్వాడీ టీచర్ ఇందిరా స్వర్ణలత పుష్పలత, కవిత, సుజాత, రమా, సుగుణ, అమ్మాజీ దేవి, మేరీ రాజ్యం పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం



**దుగ్గొండి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పదకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడని స్థానిక సర్పంచ్ ఓడెటి తిరుపతి రెడ్డి , ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో శనివారం హెల్త్ సబ్ సెంటర్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలని సబ్ సెంటర్‌లను ప్రారంభిస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో పల్లె దావఖానాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పనులు ప్రారంభిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు దావఖానాలు అందుబాటులో ఏర్పాటు చేస్తున్నామన్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ తుమ్మలపెల్లి మహేందర్, యారా శ్రీనివాస్, కందిపల్లి శంకర్, పొగాకు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## సంతకాల ఫోర్జరీ కేసులో ఇద్దరు అరెస్టు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

సంతకాల ఫోర్జరీ నకిలీ ధ్రువపత్రాల కేసులో ఇద్దరినీ అరెస్టు చేసినట్లు నెక్కొండ సిఐ హాథిరామ్ స్థానిక ఎస్ఐ మహేందర్ తెలిపారు. మండలంలోని జల్లి గ్రామంలో ఎస్టీ కార్పొరేషన్ రుణాల ఎంపికకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నలుగురికి తీర్మానం ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. కాగా ఇదే గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి ఎంపీపీ బాదావత్ విజేందర్‌లు మోసానికి పాల్పడ్డారన్నారు. నకిలీ ధ్రువపత్రాలు సంతకాలు ఫోర్జరీ చేసి తీర్మానంలో అదనంగా మరో 12 మంది పేర్లను నమోదు చేశారన్నారు. దీనిపై గ్రామ ఇన్చార్జి సర్పంచ్ సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేయడం జరిగిందన్నారు. ఇందుకు బాద్యులైన ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**-వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు బహుకరణ**



**దుగ్గొండి సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని వాసవిక్లబ్ అధ్యక్షులు గంగిశెట్టి హరినాథ్ అన్నారు. మండలంలోని తొగర్రాయి పాఠశాల విద్యార్థులకు శనివారం వాసవిక్లబ్ పోర్ట్ వరంగల్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, రబ్బర్లు, పెన్సిల్స్‌లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవిక్లబ్ ప్రజలకు అందుబాటులో ఉంటుంద న్నారు. ప్రభుత్వ పాఠశాల్లో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, ఉపకారవేతనం, రావాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గార్లపాటి నాగేంద్ర బాబు, కోశాధికారి యాద రవికుమార్, ప్రాజెక్టు చైర్మన్ పార్శి రవీందర్, పిఆర్‌వో హేమంత్ కుమార్, సెక్రెటరీ గార్లపాటి శ్రీనివాస్, అనంతుల కుమారస్వామి, ఈదుల వీరస్వామి, పద్మశ్రీ, రమాదేవి, నీరజ, విష్ణువర్దన్ పాల్గొన్నారు.

## పీరయ్య కుటుంబానికి చేయూతనందించిన స్నేహితులు



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 16, ప్రభావార్త:**

మండల కేంద్రంలోని గాడిచర్ల వాడకు చెందిన గాడిచర్ల పీరయ్య ఇటీవల అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా పీరయ్యతో కలిసి చదువుకున్న తోటి స్నేహితులు శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పీరయ్య కుటుంబానికి రూ. 18,000 ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్, శివుడు, రజని, కిరణ్, సంధీప్, అక్తర్, శ్రీను, భారతి, శైలజ, యూనస్, మధు, మధుకర్, రాజు, నరేష్, మురళీ, మల్లేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ కేంద్రంపై పోలీసుల దాడి

**-వ్యక్తిపై కేసు నమోదు**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

శుక్రవారం రాత్రి పరస ఎస్ఐ ఎస్,కె మస్తాన్ తన సిబ్బందితో కలసి పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు పాపయ్యపల్లి గ్రామంలో నాటుసారా తయారీ కేంద్రంపై దాడిచేసి ఐదు లీటర్ల నాటు సారా స్వాధీన పరుచుకున్న మని స్థానిక ఎస్ఐ తెలిపారు. పాపయ్యపల్లి గ్రామంలో డబల్‌బెడ్ రూమ్ తనీఖీ చేస్తున్న క్రమంలో ఆ గ్రామానికి చెందిన బానోత్ రమేష్ సన్నాఫ్ సమ్మయ్య, అతని ఇంటి వద్దగల ప్రభుత్వం నిషేధ నాటుసారా తయారుచేస్తు, పట్టుబడటంతో ఐదు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పసర ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా నాటుసారా తయారు చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**మండపాల వద్ద నిభందనలు పాటించాలి**

**జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్**

**భూపాలపల్లి, సెప్టెంబర్16, ప్రభాతవార్త**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో భక్తీ శ్రద్దలతో ప్రజలు జరుపుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పటిష్టమైన పోలీస్ భద్రత ఉంటుందని, మండపాల నిర్వాహకులు నియమ నిభందనలు పాటించాలని సూచించారు. మండపాల వద్ద డిజేలకు అనుమతి ఉండదని, ఉత్సవాలను భక్తీ శ్రద్దలతో నిర్వహించుకోవాలన్నారు. ఉత్సవాల సందర్బంగా అనుమతి తప్పనిసరిగా



తీసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించ రాదని, విద్యుత్ శాఖ అనుమతి తప్పని సరి అన్నారు. ప్రజలు ఎటువంటి వదంతులు నమ్మరాదని, అత్యవసర సమయంలో 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

# కార్మిక వ్యతిరేక చర్యలను అధికారులు ఉపసంహరించుకోవాలి

**కోల్‌బెల్ట్, సెప్టెంబర్16, ప్రభాతవార్త**

కార్మిక వ్యతిరేక చర్యలను అధికారుల సంఘం వెంటనే ఉపసంహరించుకోవాలని బిఎంఎస్ రాష్ట్ర అద్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గని ఆవరణలో శనివారం నిర్వహించిన గేట్ మీటింగ్‌కు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అద్యక్షత వహించగా యాదగిరి సత్తయ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.

భవిష్యత్‌లోఅధికారులతో బొగ్గు పరిశ్రమకు సంబందించిన ఏ వేదికలోను కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గోన కూడదని జాతీయ కార్మిక సంఘాల నాయకులు నిర్ణయించటం జరిగిందని వెల్లడించారు. ఈనెల 14న బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న జాతీయ కార్మిక సంఘాలైన బిఎంఎస్, ఏఐటియుసి, హెచ్ఎంఎస్, సిఐటియు, ఐఎన్‌టియుసి ఆలిండియా ప్రతినిధులతో అత్యవసర సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఏబికేఎంఎస్ వైస్ ప్రసిడెంట్ మజ్రుల్‌హాక్ అన్సారీ పాల్గోనగా 11వ వేతన ఒప్పందానికి వ్యతిరేకంగా కోలిండియా ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు తీసుకున్న చర్యల వల్ల బొగ్గు పరిశ్రమల్లో తలెత్తిన పరిస్థితులపై సమావేశంలో చర్చించటం జరిగిందన్నారు. ఈ చర్యను ఐదు కార్మిక సంఘాల ప్రతినిధులు తీవ్రంగా ఖండించారని, ఆఫీసర్స్ అసోసియేషన్ ఈ చర్యతో బొగ్గు పరిశ్రమలో కార్మికులు, అధికారుల మద్య ఏళ్లుగా కొనసాగుతున్న కోలిండియా మేనేజ్‌మెంట్ అధికారులు జీతబత్యాలు, సౌకర్యాలు, అలవెన్సులు 10 సంవత్సరాల లోపు పెంచినట్లయితే అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకోవటం జరిగిందని వెల్లడించారు. ఈ క్రమంలో అక్టోబర్ 5,6,7 తేదీలలో మూడు రోజుల పాటు సమ్మె చేయాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా సెప్టెంబర్ 21, 22 తేదీలలో గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద, అక్టోబర్ 3న ఏరియా స్థాయిలో ఉమ్మడి ధర్నాలు చేపట్టాలని కార్మిక సంఘాలు నిర్ణయం తీసుకున్నాయన్నారు. రక్షణ చర్యలు మెరుగుపరచటం కోసం జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలు సింగరేణి పరిశ్రమలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు నిర్మూలనకు రక్షణ చర్యలు పటిష్టం చేయుటకు త్రైపాక్షిక సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను పాటించాలని కోరారు. మంద రమాకాంత్, వి సుజేందర్, ఎండి యూసుఫ్, బోయిన వెంకటస్వామి, కదారి శంకర్, ఓరం లక్ష్మణ్, ఈర్ల సదానందం, రేణుకుంట్ల మల్లేష్, మల్లారెడ్డి, నారాయణ, బిక్షపతి పాల్గోన్నారు.

## ఎంజేఎఫ్ జిల్లా అధ్యక్షులుగా సతీష్‌కుమార్



**భూపాలపల్లి, సెప్టెంబర్16, ప్రభాతవార్త**

మాదిగ జర్నలిస్టుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షులుగా ఎర్రం సతీష్‌కుమార్ ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎంజేఎఫ్ సమావేశం రాష్ట్ర ఉపాద్యక్షుడు మంతెన సమ్మయ్య అద్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఉపాద్యక్షులుగా దాసరపు ప్రశాంత్, మంత్రి రాజబాబు, ప్రధాన కార్యదర్శిగా కడపాక రవి, అధికార ప్రతినిధిగా చెరుకు సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మారపల్లి చంద్రమౌళి, కోశాధికారిగా రడపాక రమేష్, కార్యదర్శిగా అంబాల రవీందర్, సహాయ కార్యదర్శిగా పుల్ల సృజన్ ఎన్నికయినట్లు ప్రకటించారు.

## నేడు జాతీయ సమైక్యత పతాకావిష్కరణ

**మహాముత్తారం, సెప్టెంబర్16, ప్రభాతవార్త**

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అద్యక్షురాలు రత్నం సుభద్ర జాతీయ సమైక్యత పతాకావిష్కరణ చేయటం జరుగుతుందని, ఈ కార్యక్రమంకు జిల్లా ప్రాదేశిక సభ్యులు లింగమల్ల శారద హాజరు అవుతున్నందున ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## గాయపడిన వారికి కాంగ్రెస్ నాయకులు పరామర్శ



**మహాముత్తారం, సెప్టెంబర్16, ప్రభాతవార్త**

ఏఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎంఎల్ఏ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఇటీవల గాయపడిన స్తంబంపల్లి సర్పంచ్ జాడీ రాజయ్యను మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం మండల కాంగ్రెస్ అద్యక్షులు పక్కల సడవలి, పీసీసీ బెల్లంకొండ కిష్టయ్య, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారదదుర్గయ్య, జంగిడి రాజేష్ తదితరులు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించాలి

**మహాముత్తారం, సెప్టెంబర్16, ప్రభాతవార్త**



మహాముత్తారం మండల కేంద్రంలో అంగన్‌వాడీల సమ్మెకు మండల కాంగ్రెస్ నాయకులు శని వారం మద్దతు పలికారు. వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వారు చేపట్టిన సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు చెల్లించాలని, ఆయాలకు 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారదదుర్గయ్య, మండల ఉపాద్యక్షులు రామోజీ, మండల ఎస్టీ సెల్ అద్యక్షుడు అనుప వెంకటయ్య, ఉపసర్పంచ్ వేముల మధుకర్ తదితరులు పాల్గోన్నారు.

## మట్టి లింగాలను తయారు చేసిన మహిళలు

**భూపాలపల్లి, సెప్టెంబర్16, ప్రభాతవార్త**

సుప్రసిద్ద ఆద్యాత్మిక పుణ్యక్షేత్రమైన కాశీ విశ్వేశ్వరుని సన్నిదిలో కార్తీక మాసం నందు దివ్య మంగళవారం జరుగనున్న కోటి పార్ధీవ లింగార్చనలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చెల్పూర్, గొర్లవీడు గ్రామానికి చెందిన మహిళా భక్తులు మట్టితో లింగాలను తయారు చేశారు. అత్యంత భక్తీ శ్రద్దలతో కోటి లింగాలకు అవసరమైన మట్టి, వస్తు సామాగ్రి కాశీ పుణ్య క్షేత్రం నుండి రాగా మహిళలు భక్తి పారవశ్యంతో తయారు చేసి కాశీ క్షేత్రంకు పంపటం కోసం ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడి రజిత, అయిత లక్ష్మి, చక్రపు వాసవి, ముప్పుడోజు ఉర్మిళ, రామదాసు తిరుపతమ్మ, అడ్డగట్టు పద్మ, విడిదినేని సబిత, లక్ష్మి బృందం పాల్గోన్నారు.







## కాటారంలో పాడి రైతుల అవగాహన సదస్సు

**కాటారం, సెప్టెంబర్16, ప్రభాతవార్త**



పివి నర్సింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం మామూనూర్, వరంగల్ జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహకారంతో శనివారం కాటారం మండల కేంద్రంలో పశువైద్య శిభిరం, పాడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ రాజన్న, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ రంగారావు ఆద్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం 420 పశువులకు చికిత్స నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీధర్, మధు, రాకేష్‌శర్మ, రమేష్ పాల్గోన్నారు.

## మృత కుటుంబానికి పరామర్శ

**కాటారం, సెప్టెంబర్16, ప్రభాతవార్త**



కాటారం మండలం బొప్పారం గ్రామంలో పప్పుల పెద్దలక్ష్మి దశదినకర్మ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్ హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిల్ల కిరణ్, గాలి సడువలి, రాజేంద్రాచారి, అలగొండ రమేష్, చిడినేపల్లి మాజీ సర్పంచ్ వూర వెంకటేశ్వర్‌రావు, మంతెన మహేష్, బండం రాజేందర్, మంతెన రమేష్, చీర్ల సంపత్, మంతెన రాములు, మంతెన పెద్ద రమేష్, అక్కపక వెంకటేష్, మంతెన రాజయ్య, మంతెన వేణు, కొర్రలు వెంకటేష్, మంతెన వెంకటరాజు, మంతెన శ్రీకాంత్ పాల్గోన్నారు.

## పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్16, ప్రభాతవార్త**



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ ఆద్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరాహార దీక్షలు ఐదవ రోజుకు చేరాయి. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అద్యక్షుడుమంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన దీక్షలను జిల్లా అద్యక్షుడు బట్టు విజయ్‌కుమార్ ఆద్వర్యంలో చేపట్టగా ఐదవ రోజు దీక్షలు కొనసాగాయి. ఈనెల 18 నుండి 22 వరకు జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రానున్న రోజులలో వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తే బీజేపీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోర్నాల రాజేందర్, మొలుగూరి మొగిలయ్య, కల్లెపల్లి కుమార్, సిలివేరి పవన్, బొక్క రవిశంకర్, పోశాల విఘ్నేష్, మంద కిరణ్, ఎర్ర బద్రయ్య, దుప్పటి క్రిష్ణ, సంజీవ్ తదితరులు పాల్గోన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో ఆర్థిక భరోసా

**చిట్యాల, సెప్టెంబర్16, ప్రభాతవార్త**

వివిధ అనారోగ్య కారణాలతో ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన భాదితులకు సీఎంఆర్ఎఫ్ డబ్బులతో ఆర్థిక భరోసా కల్పించటం జరుగుతుందని జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేక చొరవతో బాధితులకు ఆర్థిక సహాయం అందించటం జరిగిందని అన్నారు. కొత్తపేట, పాసిగడ్డతండా, సిఆర్‌పల్లి, చిట్యాలకు చెందిన నలుగురు బాధితులకు మంజూరైన 1.35 లక్షల చెక్‌లను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పూర్ణచందర్‌రావు, లావుడ్య రజితరాజ్‌నాయక్, చింతల స్వేతసుమన్, ఎంపిటీసీ కట్కూరి పద్మనరేందర్, నాయకులు ధరావత్‌రాజు నాయక్, కిష్టయ్య, అల్లం రవీందర్, పాండ్రాల వీరస్వామి, చేరి రవీందర్, చిలుముల రమణాచారి, బుర్ర శ్రీధర్, వేముల శ్రీనివాస్, సాద మల్లయ్య, బుట్టి ఉపేందర్, సహోదర్, కుమార్, పున్నం నరేష్, రాజయ్య, సుమన్, యాకోబ్ తదితరులు పాల్గోన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి ఇంటిని ముట్టడించిన అంగన్వాడీ ఉద్యోగులు

**అంగన్వాడీ సమ్మెపై ప్రభుత్వం నిర్బంధం ఆపాలి**
**అంగన్వాడీలతో తక్షణమే చర్చలు జరపాలి**
**అంగన్వాడీ యూనియన్ గౌరవాధ్యక్షులు**
**సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**



**హన్మకొండ,సెప్టెంబర్16,ప్రభాతవార్త**

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలు శనివారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు హన మ్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ రామ్ నగర్లోని మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు ఇంటి ముట్టడికి యత్నిం చారు.పబ్లిక్ గార్డెన్ నుండి ర్యాలీగా అంగన్వాడీ ఉద్యోగులు అంబేద్కర్ సెంటర్ మీదుగా మంత్రి ఇల్లు ముట్టడికి రావడంతో రోడ్డు పైనే బారికెడ్లు పెట్టి వారిని లోనికి పోకుండా పోలీసులు అడ్డుకున్నారు.లోనికి పోవడానికి యత్నించిన అంగన్వాడీ ఉద్యోగులతో తోపులాట జరిగింది. అనంతరం అక్కడే బయట నుండి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తన నినాదాలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి సిఐటియు జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ గంటపాటు రోడ్డుపైనే బైఠాయించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.గత ఆరు రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు శాంతియుతంగా సమ్మె చేస్తుంటే పరిష్కరించాల్సిన ప్రభు త్వమే అంగన్వాడీ ఉద్యోగులను రెచ్చగొట్టే విధంగా అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం చాలా దారుణమన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేకుంటే సమ్మెను తీవ్రతరం చేస్తామని తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని రమేష్ డిమాండ్ చేశారు.అంగన్వాడీ ఉద్యోగు లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26వేలు, గ్రాడ్యూటీ చెల్లించి పీఎఫ్, ఈఎస్ఐ,రూ.10లక్షల ప్రమాదబీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆన్లైన్ పని విధానం రద్దు చేయడంతో పాటు జీతంలో సగం పెన్షన్ ఇవ్వాల న్నారు. రిటైర్మెంట్ టీచర్లకు రూ.10లక్షలు ఆయాలకురూ.5లక్షలు చెల్లించాలన్నారు.సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలను మానుకొని సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం కృషి చేయాలని రమేష్ హితవు పలికారు.సెప్టెంబర్20వ తేదీన కలెక్టరేట్ను ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు బొల్లారపు సంపత్, జమున,నాంపల్లి శోభారాణి,రామాదేవి,గుడిశాల శోభారాణి, పూజారి రామాదేవి, సమ్మక్క, బి. హైమావతి, జె.స్వరూపారాణి, కిరీట,శారద, రాజేశ్వరి తదిత రులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తిని తీసుకొని ప్రజా సమస్యలపై గళమెత్తాలి

**సిపిఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి**
**కె.బిక్షపతి**

హన్మకొండ,ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని సిపిఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు.సిపిఐ ఆధ్వర్యంలో కాజీపేట మండలంరాంపూర్లోని ఆర్శనపల్లి హనుమంతరావు విగ్రహం వద్ద నివాళులర్పించారు.అనంతరం మండల కార్యదర్శి మునగాల బిక్షపతి అధ్యక్షతన జరిగిన వారోత్సవాల కార్యక్రమంలో కర్రె బిక్షపతి మాట్లాడారు.సిపిఐ ఆధ్వర్యంలో హైదరాబాద్లో జరిగే సెప్టెంబర్ 17న విలీన దినోత్సవం కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.తెలంగాణ సాయుధ పోరాటలో పాల్గొని 4500మంది తమ ప్రాణాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు.పాలక వర్గాలు చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అట్టి కుట్రను తిప్పికొట్టేందుకు తెలంగాణ రైతన్న సాయుధ పోరాట చరిత్రను గ్రామ గ్రామాన ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతన్న సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ఈ తరం యువతకు అవగాహన చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.దేశ స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదవానికి ఇళ్ల స్థలం నిలువ నీడ కూడు విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు దొరకగా దారిద్రంలో కొట్లాడుతూ ఎంతో మంది జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరో పక్క తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను హిందూ ముస్లింల మధ్య కొట్లాటగా చిత్రీకరిస్తూ అబద్దాలు కుట్రతో విమోచన దినం



అయిందని చెప్పడం బిజెపికి మీ పార్టీకి ఏమన్నా సంబంధం ఉందా అని ప్రశ్నించారు.17న హైదరాబాద్లో ఎగ్జిబిషన్ గ్రౌండ్ యందు సిపిఐ ఆధ్వర్యంలో విలీన దినోత్సవ భారీ బహిరంగ సభను జయప్రదం చేయుటకు వందలాది మంది జిల్లా నుండి తరలి రావాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.కార్య క్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేశం,కొట్ట వెంకటేష్, శంకర్నాయక్, దీన,బొట్టు బిక్షపతి, సుమన్, రాజమణి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కరుణశ్రీ ఈవెంట్స్ జానపద ప్రథమ మహోత్సవాలకు మంత్రికి ఆహ్వానం

**పర్వతగిరి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరుణశ్రీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే జానపద ప్రథమ మహోత్సవాలు 2023కు ముఖ్య అతిథిగా విచ్చేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మండలంలోని దౌలత్ నగర్ గ్రామానికి



చెందిన కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్(కరుణాకర్), పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరం రావు, పర్వతగిరి ఎంపీటీసీ మాడుగుల రాజుతో కలిసి శనివారం ఆహ్వాన పత్రిక అందిం చారు.పర్వతగిరి మంత్రి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

**-ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్**

**రాయపర్తి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

కుట్టు మిషన్ శిక్షణతో మహిళలు స్వశక్తితో ఎదగాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న ఆరు సెంటర్లలోని 300 మంది మహిళలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు,డ్రెస్ కోడ్ చీరెలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పిటీసీ రంగు కుమార్ గౌడ్,



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుదీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, కుందురు రామచంద్రారెడ్డి, సర్పంచ్ గానె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, నాయకులు వనజ రాణి, పూస మధు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా నిట్ 21వ స్నాతకోత్సవం

**విద్యార్థులకు పట్టాలు,బంగారు పథకాలు పంపిణీ**




**హన్మకొండ,ప్రభాతవార్త**

నిట్ 21వ స్నాతకోత్సవం శనివారం ఇన్స్టిట్యూట్ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి తన స్వాగత ప్రసంగంలో మాట్లాడారు.ఈ కాన్వొకేషన్లో 1064 బీటెక్,603 ఎంటెక్,154 ఎమ్మెస్సీ,7పిజీ డిప్లొమా,23 ఎంబీఏ,52 ఎంసీఏ 126 పిహెచ్డి విద్యార్థులకు నిట్ విలువైన డిగ్రీలను ప్రధానం చేస్తున్నామని చెప్పారు.21వ కాన్వొకేషన్లో మొత్తం 2029 మంది విద్యార్థులు డిగ్రీలు అందుకుంటున్నట్లు తెలిపారు.నిట్ వరంగల్ 1959లో స్థాపించబడిందని నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను ప్రోత్సహించడానికి దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయబడిన ఆర్ఈసీలలో మొదటిది అని ఆయన అన్నారు.ఎన్ఐటీ వరంగల్పరిశోధనలతో ఆనూహ్యంగా పని చేస్తుందన్నారు.దాదాపు 583 జర్నల్లను ప్రచురించిందని దాదాపు 7.5కోట్ల కన్సల్టింగ్,ప్రాజెక్ట్ గ్రాంట్లను పొందాయని ఆయన అన్నారు.98 శాతం డిగ్రీ,పిజి విద్యార్థులు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ల ద్వారా ప్లేస్మెంట్ ఆఫర్లను పొందడంలో విజయం సాధించారన్నారు.అత్యధిక వేతన ప్యాకేజీ రూ.88లక్షలు సగటు రూ.17లక్షల ఫార్చ్యూన్ 500 కంపెనీలతో సహా అనేక కంపెనీలు మా విద్యార్థులను వివిధ విద్యా కార్యక్రమాల నుండి రిక్రూట్ చేసుకోవడానికి క్యాంపస్ని సందర్శించాయన్నారు.విశిష్ట పూర్వ విద్యార్థుల పురస్కార ప్రదానోత్సవం 10 అక్టోబర్ 2022 ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపక దినోత్సవం నాడు జరిగిందని మా పూర్వవిద్యార్థులు వివిధ ఫోరమ్లలో వారి విశిష్ట సహకారం గుర్తింపు కోసం మమ్మల్ని గర్వించేలా చేసారని 1983లో మెకానికల్ ఇంజినీరింగ్ బీటెక్ నుండి మా పూర్వ విద్యార్థులలో ఒకరైన కృష్ణప్రసాద్ ఐపీఎస్ రిటైర్డ్ జంషెడ్పూర్ చైర్మన్గా నియమితుల య్యారన్నారు.అనంతరం యూజీ,పీజీ విద్యార్థులకు పిహెచ్డీ పట్టాలను,బంగారు పథకాలను, ఇన్స్టిట్యూట్ గోల్డ్మెడల్స్ను డాక్టర్ వి.కె సరస్వత్ అందజేశారు. కానొవ్కేషన్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ ముధు మూర్తి,డీన్ల సెనేటర్లు కాన్వొకేషన్లో పాల్గొన్నారు.

ఆర్పి-01, ఆర్పి-02 రైటప్: మాట్లాడుతున్న దృశ్యం

మండల అభివృద్ధికి కృషి చేయాలి

రాయపర్తి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

అందరి సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధికి బాటలు వేద్దామని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు.శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.అంశాలపై చర్చించడం జరిగింది.ప్రజా ప్రతినిధులు పలు సమస్యలపై ఎంపిపి అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది.సర్పంచ్ రెంటాల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాయపర్తి వయా రాగన్నగూడెం,పెరికెడ్ కోత్తూరు మీదుగా వరంగల్ వరకు బస్సు నడపాలని సంబంధిత ఆర్టీసీ అధికారి దృష్టికి తీసుకువచ్చారు.దీనిద్వారా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది ఉండదనిఅన్నారు.ఈ సందర్భంగా ఎంపిపి జినుగు రెడ్డి మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం ద్వారా మండలంలోని గ్రామాలలో ఉన్న సమస్యలు అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకురావడం ద్వారా ఏ గ్రామంలో సమస్య ఉందని తెలుసుకోవడంతో పాటు సమస్య పరిష్కరించడానికి త్వరగా వీలుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ రంగు కుమార్ గౌడ్, ఎంపీడీవో జి కిషన్ నాయక్, సర్పంచులు సూదుల దేవేందర్, కోదాటి దయాకర్, కుక్కల భాస్కర్, కందికట్ల స్వామి, భూక్య బద్రు నాయక్, భూక్య వెంకట్ నాయక్, సుందర్ నాయక్, నేతావత్ కిషన్ నాయక్, ఎల్లయ్య, హేమలత రవీందర్ రెడ్డి, లేతకుల సమతియాదవరెడ్డి, ఎంపీటీసీలు ఐత రాంచందర్, భూక్యా క్రాంతి, బిజ్జల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ అండగా నిలుస్తుందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం వివిధ కారణాల చేత అకాలంగా మృతి చెందిన 20 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున రూ.కోటి విలువైన రైతుభీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన రైతుభీమా పథకం వలన యావత్తు తెలంగాణ రైతులు భరోసాగా బ్రతుకుతున్నారన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు అకాల మరణం పొందితే వారిపై ఆధారపడ్డ కుటుంబం రోడ్డున పడుతుంది. రైతు బతికున్నప్పుడు ఎంత గౌరవంగా బతికారో యజమాని చనిపోయాక కూడా అంతే గౌరవంగా బతకాలనే ఉద్దేశ్యంతో రూ.5 లక్షల ప్రమాద భీమాని యావత్ ప్రపంచం మెచ్చే విధంగా ఐక్యరాజ్యసమితి అభినందించే విధంగా పథకం తీసుకువచ్చారు. రైతుల ఆర్థిక మరియు సామాజిక భద్రతను నిర్ధారించడానికి, తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగంలోని ఇతర కార్యక్రమాలకు అదనంగా రైతుల సమూహ జీవిత భీమా పథకం(రైతుభీమా) పేరుతో ఇక వినూత్న పథకాన్ని రూపొందించింది మరియు అమలు చేస్తోంది. రైతు సమూహ జీవిత భీమా పథకం రైతు కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రత మరియు ఉపశమనాన్ని అందిస్తుంది. 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు ఈ పథకం కింద నమోదు చేసుకోవడానికి అర్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పి కో ఆప్షన్, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఆర్ఎస్ఎస్ డైరెక్టర్లు, రైతుబంధు కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్లు, ఎంపిటిసిలు, సర్పంచ్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ శాఖ అధికారి, ఏఓలు, ఏఈఓలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్టం పరిహారం ముసుగులో ఎమ్మెల్యే పెద్ది రాజకీయం

**-పరిహారం అడిగిన రైతులపై కేసులు పెడతామని బెదిరింపులు**

**-రేవూరి ప్రకాష్ రెడ్డి**

నర్సంపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

పంట నష్టం పరిహారం ముసుగులో రాజకీయం చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని నర్సంపేట మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్లో చేరితేనే ప్రయోజనాలు అందుతాయని ప్రజలకు ఎర వేస్తున్నారని విమర్శించారు. భూమిలేని బిఆర్ఎస్ కార్యకర్తలకు సైతం పంట నష్టం పరిహారం చెక్కులు అందించి, ఇతర పార్టీల్లో ఉన్న నిజమైన లబ్ధిదారులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పంట నష్టం పరిహారం ఏది అంటూ అడిగిన అర్హులైన రైతులపై కేసులు బనాయించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పెద్ద సారు కేసీఆర్ ఖమ్మంలో రైతులకు బేడీలు వేయిస్తే, చిన్న సారు పెద్ది పరిహారం అడిగిన రైతులను అధికారుల ద్వారా బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గులాబీ జెండా కిందికి వస్తేనే బీసీ బంధు, దళిత బంధు వంటి పథకాలు వర్తిస్తాయని ప్రజలకు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి కుటిల రాజకీయాలకు పాల్పడటం ఎమ్మెల్యే పెద్ది నీతికి నిదర్శనం అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇలాంటి పంట నష్టం పరిహారం విషయంలో పార్టీలకతీతంగా వ్యవహరించానని గుర్తు చేశారు. కుట్ర పూరిత, స్వార్థ రాజకీయాలు మానుకోని ప్రజలందరికీ మేలు కలిగేలా వ్యవహరించాలని ఎమ్మెల్యే పెద్దిని డిమాండ్ చేశారు రేవూరి ప్రకాష్ రెడ్డి. ఏడాదిన్నర కాలంగా చోద్యం చూసి ప్రస్తుతం హడావిడిగా అరెస్టులు, కేసులు అంటూ హంగామా చేస్తున్నారని అన్నారు.



## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అనిర్వచనీయం

**-ఏఐఎఫ్‌డిడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ**



నర్సంపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎంతో స్ఫూర్తిదాయకమైనదని పురుషులతో సమానంగా ప్రత్యక్షంగా పరోక్షంగా పోరాటంలో భాగస్వాములు అయ్యారని ఆ త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగాల రాగసుధ పిలుపునిచ్చారు. శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా డివిజన్ స్థాయి సదస్సును సంఘం డివిజన్ అధ్యక్షురాలు జన్ను జమున అధ్యక్షతన నర్సంపేటలో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాగసుధ మాట్లాడుతూ మోడీ, కేసీఆర్ పాలనలో మహిళలపై హింస వేధింపులు విపరీతంగా పెరిగిపోయాయని మహిళా రక్షణ చట్టాలు ఉన్న అమలుకు నోచుకోవడం లేదని ఆనాడు బ్రిటీష్ నైజాంలకు వ్యతిరేకంగా తిరగబడి పోరాడిన మహోద్యమ నాయకురాలు ఆరుట్ల కమలాదేవి మద్దికాయల లక్ష్మక్క మల్లు స్వరాజ్యం చాకలి ఐలమ్మ లాంటివారు మహిళల కేకే యావత్ తెలంగాణ సమాజానికి ఉద్యమ ప్రేరణకు ఆదర్శంగా నిలిచారని వారి స్ఫూర్తితో మహిళా హక్కుల కోసం అనిచివేతకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారానికి మహిళలు నడుము బిగించాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘం జిల్లా డివిజన్ నాయకులు నకినబోయిన భవాని, గణిపాక బిందు, అప్సర సరూప, రాజమ్మ, రజిత, పద్మ, లక్ష్మి, కేతమ్మ, నారాయణ విశ్వరూప పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

నర్సంపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ అన్నారు. శనివారం నర్సంపేట పట్టణ అధ్యక్షుడు బాల్నే జగన్ అధ్యక్షతన పట్టణంలో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిసత్వం, పరాయి పాలన, హింస నుండి విముక్తి పొందడం స్వతంత్రమైతే నా తెలంగాణకు అది పూర్తిగా లభించింది. సెప్టెంబర్ 17న ఈ విమోచన దినం నాడు నాటి నిజాం అకృత్యాలు మర్చిపోవద్దని అన్నారు. బాల్నే జగన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాటాలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ దిరత్వం తోడై నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడి భారత యూనియన్లో విలీనమై స్వేచ్ఛ స్వతంత్రాలను పొందిన సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు ముమ్మాటికీ విమోచన దినమే, అధికారంలకు రాకముందు సెప్టెంబర్ 17న ఎందుకు జరుపరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరాములు, ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, రామాంజనేయులు, చిలువేరు రమేష్, మల్యాల సాంబమూర్తి, దుగ్యాల సమ్మయ్య, బీజేవైఎం కన్వీనర్ జూలూరి మనీష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, పంజాల రాము, మద్దెపెల్లి క్రాంతి, రామకృష్ణ, రమేష్, పాండ్య, చీర కృష్ణ, విక్రమ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.






## దళిత బంధు ఇస్తున్న సీఎంకి ధన్యావాదాలు



నర్సంపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

నాగుర్ల పల్లి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన మాల మహానాడు సమావేశంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలులో లేని దళిత బంధు పథకాను ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభివృద్ధి కోసం మన రాష్ట్రంలో అమలు చేస్తున్నాడని దళితులు దళిత బంధు పథకాను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. అదేవిధంగా ప్రధాని మోదీకి దళితుల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే దేశం మొత్తం దళిత బంధు పథకాను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప అధ్యక్షుడు కునమల కమలాకర్, మండల అధ్యక్షుడు యశోద నర్సింగం, పెరుమండ్ల కట్టస్వామి, పెద్ద కట్టస్వామి, కొమ్ముల నారాయణ, శేఖర్, నరసింహ స్వామి, రాములు, ఉపేందర్, మల్లేష్, రాజు, వసంత, ఏలేంద్ర, సుగుణ, హలమ్మ, శ్రీవాణి, శశిరేఖ, రజిత, లక్ష్మి, పూలమ్మ, లత తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జడ్పీ ఫ్లోర్ లీడర్



నల్లబెల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలను స్థానిక జడ్పీటీసీ, జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి శనివారం పరామర్శించారు. మండలంలోని గుండ్లపాడు గ్రామానికి చెందిన ఎండి మహిమూద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించడంతోపాటు ఇదే గ్రామానికి చెందిన దురిశెట్టి శ్రీధర్ తల్లి రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని సైతం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లంకపల్లి గ్రామానికి చెందిన రైతు కీసరి రాకేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. మృతుల కుటుంబానికి అండగా ఉంటామని ఆ కుటుంబాలకు పెద్ది స్వప్న ధైర్యం చెప్పారు. వీరి వెంట బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ ఇంచార్జిలు మామిండ్ల మోహన్ రెడ్డి, స్థానిక నాయకులు వెంకన్న, సుధాకర్, భిక్షపతి, రవి, వెంకటేశ్వర్లు, కస్తూరి, రవీందర్, మామిళ్లపల్లి రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ మాస వారోత్సవాలు

నల్లబెల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని నరకపేట గ్రామంలోని రైతు వేదిక భవనంలో సర్పంచ్ వక్కల మల్లక్క అధ్యక్షతన ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాస వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ముందుగా రుద్రగూడెం సర్కిల్‌కు సంబంధించిన అంగన్వాడీ టీచర్లు పోషకాహారాలతో కూడిన వంటకాలను తయారుచేసి సర్వాంగ సుందరంగా అందరినీ ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. వీటితో పాటు రంగవల్లి రూపంలో పోషక పదార్థాలు ఏర్పాటు చేసి తల్లులకు బాలింతలకు చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యూస్నీ రాణి, శ్యామలాదేవి, సర్కిల్‌కు సంబంధించిన గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారులు, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారు

**❍బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషిచేయాలి ❍నాగజ్యోతిని గెలిపించి కేసిఆర్‌కు కానుకగా ఇవ్వాలి ❍బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మణ బాబు**



**ములుగు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కేసిఆర్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం త్వరలో ప్రారంభం చేయనున్నందున పనులను శనివారం పరిశీలించారు. లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగిన తరువాత కేసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరంటు, సాగునీరు, ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ, మైనార్టీ రుణాలు, పంట రుణమాఫీ లతో పాటు ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. కేసిఆర్ కలలు కన్నా బంగారు తెలంగాణను తొమ్మిదేళ్ల పాలనలోనే సాధించారని ఆయన తెలిపారు. పాలమూరు రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టును ప్రారంభించిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని, మహబూబ్ నగర్ జిల్లా సస్యశ్యామలం కానుందని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీకి రూ. 180 కోట్ల రూపాయలు మంజూరు చేసి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెడికల్ విద్యను అందుబాటులోకి తేనున్నారని వివరించారు. ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికునివలే పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ములుగు జిల్లాలో కేసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే రానున్న రోజుల్లో ములుగు అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించి కేసిఆర్‌కు కానుకగా ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు, ములుగు, వెంకటాపూర్, ఏటూరునాగారం, తాడ్వాయి ఎంపిపిలు గంధ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, అంతటి విజయ నాగరాజు, గొంది శ్రీవాణి, జడ్పీటీసీ గై రుద్రమ దేవి, మండల పార్టీ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, రమణా రెడ్డి, గడదాసు సునీల్, వెంకటాపురం సీనియర్ నాయకులు గొడవర్తి నర్సింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేడే పాడెం క్రిష్ణ ప్రసాద్ పదవి విరమణ

**ములుగు లీలా గార్డెన్‌లో సన్మాన కార్యక్రమం హాజరుకానున్న ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు**



**ములుగు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కన్నాయిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో స్కూల్ అసిస్టెంటు (ఇంగ్లీషు) టీచర్‌గా, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొడెం క్రిష్ణ ప్రసాద్ పదవీ విరమ ఆత్మీయ అభినంద సభ ఈ నెల 17 ఆదివారం ఉదయం 10.30 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ లో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 37 సంవత్సరాల సుదీర్ఘ కాలంగా ఉపాధ్యాయ వృత్తిలో వేలాది మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది, వారి భవిష్యత్తుకు బాటలు వేసిన కృష్ణ ప్రసాద్ ముందస్తూగా పదవీ విరమణ తీసుకు న్నాడు. ములుగు జిల్లా ప్రజలకు సేవ చేసేందుకు ఆయన క్రియాశీల రాజకీయాల్లో ప్రవేశించనున్నారు. పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగ కాంతారావు, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ఆదిలాబాద్‌కు చెందిన గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి గెడెం నగేష్, ట్రైకార్ జీఎం కుంజ శంకర్ రావు, ములుగు ఎంపీపీ గంధ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ పొడెం రత్నం, ఆదివాసీ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే సాయిబాబా, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ చంద లింగయ్య దొర, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ, వివిధ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హాజరుకానున్నారు.

## బిజెపిలో పలువురి చేరిక

**❍బిజెపితోనే రాష్ట్రాభివృద్ధి ❍డా. అజ్మీర ప్రహ్లాద్**



**ములుగు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** బిజెపి తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బిజెపి నాయకులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. అజ్మీర ప్రహ్లాద్ అన్నారు. ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామం ఎర్ర గట్టమ్మ వద్ద సమావేశం ఏర్పాటు చేసి దివంగత నేత అజ్మీర చందూలాల్ కుమారుడు డా.అజ్మీర ప్రహ్లాద్ నేతృత్వంలో సుమారు 50 మంది బిజెపిలో చేరారు. డా. ప్రహ్లాద్ పార్టీలో చేరే వారిని బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆయన అన్నారు. బిజెపిలో చేరిన వారిలో దిండిగాల సారయ్య, వీరమల్ల రవి, మామిడి నర్సయ్య, బుడిమె తిరుపతి, శానబోయిన సూరయ్య, మోరె బక్కయ్య, మోరె రాజయ్య, సంపంగి బక్కయ్య, యాదగిరి, రావు బుచ్చయ్య, పైడి, పల్లెబోయిన రాజేందర్, మోరె నారాయణ, శానబోయిన సదానందం, కొలగాని ప్రభాకర్‌తో పాటు సుమారులో యాభై మంది చేరినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపారు.

## కోయగూడ ఎల్లపూర్‌లో వైద్యశిబిరం

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:** మండలంలోని కోయగూడ ఎల్లాపూర్ గ్రామపంచాయితీ సర్పంచ్ గార రమాదేవి అధ్యక్షతన గ్రామ పంచాయితీ కార్యాలయంలో డాక్టర్ సుచరిత ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలందరికి పరీక్షలు చేసి ఉచిత మందుల పంపిణీ చేశారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబల కుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. కార్యదర్శి రెడ్డి లక్ష్మినారాయణ, ఏఎన్ఎం ధనలక్ష్మి, ఆశ వర్కర్ హేమలత, కారోబార్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ముకుందరావు,పాల్గొన్నారు.

## అసంపూర్తిగా అంబేద్కర్ భవన నిర్మాణ పనులు

-తెలంగాణ మాల మహానాడు



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మంగపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనాన్ని తెలంగాణ మాల మహానాడు మంగపేట మండల ప్రధాన కార్యదర్శి కర్రీ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో భవన నిర్మాణ పనులను తెలంగాణ మాల మహానాడు నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా ములుగుజిల్లా అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ జిల్లా సభ్యులు రాజమల్ల సుకుమార్ మాట్లాడుతూ ములుగుజిల్లాలో 53వేల ఓట్ల దళిత జనాభా కలిగిన జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం లేదని మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటం అత్యంత బాధాకరమని కేవలం ఓట్ల కోసమే దళితులను వాడుకుంటున్న ప్రజా ప్రతినిధులు భవన నిర్మాణం కోసం చొరవ తీసుకోకపోవడంతో బాధాకరమని వేరే నియోజకవర్గాలలో ప్రజాప్రతినిధులు వారి నిధుల నుండి అంబేద్కర్ భవన నిర్మాణాల పట్ల కనీస శ్రద్ధ లేని కేవలం దళితులను ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే అన్ని రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని మండిపడ్డారు. దివంగత మాజీ మంత్రివర్యులు అజ్మీరా చందులాల్ మంత్రిగా ఉన్నప్పుడు అంబేద్కర్ భవన నిర్మాణం కోసం రూ.25లక్షలు భవన నిర్మాణం కోసం మంజూరు చేశారు. కానీ నిర్మాణ పనులు నేటికి పూర్తికాకపోవడం బాధాకరమని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి ఎన్నికల సమయం ముందు ఆయన అంబేద్కర్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయవలసిందిగా తెలంగాణ మాల మహానాడు ములుగుజిల్లా వక్షాన జిల్లా అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ రాజమల్ల సుకుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కర్రీ నాగేంద్రబాబు, మండల అధికార ప్రతినిధి మురుకుట్ల నరేందర్, మాజీ మండల అధ్యక్షులు తాలూకా సంపత్, మండల సంగం నాయకులు దొడ్డ భాస్కర్, దాసరి సతీష్, నగరపు విరస్వామి, సాంబశివరావ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మచ్చలేని గొప్ప వ్యక్తి పొడెం

**జేఏసీ కన్వీనర్ ఎం.నాగేశ్వర్ రావు**

**కన్వీనర్లు మహ్మద్ సర్వర్ అహ్మద్, ఏళ్ల మధుసూదన్, జనగాం బాబురావు**



**ములుగు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** 37 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో మచ్చలేని గొప్పవ్యక్తిగా టిఎస్ టిడబ్ల్యూటియు రాష్ట్ర అధ్యక్షులు పొడెం క్రిష్ణ ప్రసాద్ పేరొందాడని జేఏసీ కన్వీనర్ మాదుగురి నాగేశ్వర్ రావు జాయింట్ కన్వీనర్లు ఏళ్ల మధుసూదన్, ఎండీ . సర్వర్ అహ్మద్, జనగాం బాబురావులు అన్నారు. ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద పదవి విరమణ పొందుతున్న టిడబ్ల్యూటియు రాష్ట్ర అధ్యక్షులు పొడెం క్రిష్ణ ప్రసాద్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. లీలా గార్డెన్‌లో ఆదివారం జరుగబోయే పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్లు గుల్లగట్టు సంజీవ, మంకిడి రవి, హట్కార్ సమ్మయ్య, కిర్మాణి, మక్బూల్, కలాలి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లిని మండలంగా ప్రకటించాలి

**ఆత్మ చైర్మన్ చంద చక్రపాణి**



**ములుగు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోనే బిఆర్ఎస్ బలంగా ఉన్న మల్లంపల్లిని మండలంగా ప్రకటించాలని ములుగు ఆత్మ చైర్మన్ చంద చక్రపాణి అన్నారు. 2018 లో సిఎం కేసిఆర్ మండలం ఏర్పాటు చేస్తానని ప్రకటించారని, ములుగు జిల్లా అయింది కాని, మల్లంపల్లి మండలం ఏర్పాటు కాలేదని తెలిపారు. మండలం ఏర్పాటు చేసే బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు. మల్లంపల్లి మండల ప్రజల ఆకాంక్ష నెరవేరే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## యశ్విత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్

**మంగపేటరూరల్, ప్రభాతవార్త:** మంగపేట మండలం, కొత్త మల్లూరు గ్రామంలో మంచర్ల నరేష్ హేమలత కూతురు యశ్విత(3సం,) తీవ్రమైన కడుపు నొప్పితో ఇటీవల మృతి చెందగ శోక సంద్రంలో ఉన్న పాప తల్లిదండ్రులను శనివారం శ్రీరామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ పరామర్శించి ఆర్థిక సహాయం రూ.3వేలు, 25కేజీల బియ్యం అందజేశారు. అదేవిధంగా మల్లూరులో మృతి చెందిన పోలోజు చంద్రం కుటుంబ సభ్యులను పరామర్శించి దశ దిన కర్మలకు రూ. 3000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బాడిశ నవీన్, గుమ్మాల వీరాస్వామి, మునిగేల మహేష్, ఇందారపు రమేష్, పండా శ్రీను, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సోయం ఈశ్వర్, యలందాసరి నరష్, బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి కుదురుపాక చిట్టిబాబు, మల్లూరు నరసింహాస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ నూతల కంటి ముకుంద, బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యలందాసరి నరసింహారావు, గ్రామ మైనారిటీ సెల్ అధ్యక్షులు అలీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# గణపతి మండప నిర్వాహకులు నిబంధనలు పాటించండి

## వరంగల్ ట్రాఫిక్ ఎసిపి ఎం.భోజరాజు



**పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త**

గణపతి మండప నిర్వాహకులు నిబంధనలు పాటించాలని వరంగల్ ట్రాఫిక్ ఎసిపి ఎం.భోజరాజు అన్నారు. వరంగల్ పోలీసు కమిషనర్ ఎం.వి.రంగనాథ్ ఆదేశాల మేరకు వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శనివారం మట్టెవాడ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో వరంగల్ ట్రాఫిక్ ఎసిపి ఎం.భోజరాజు ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీలకు, నిర్వాహకులకు కొన్ని సూచనలు చేశారు. ఎసిపి భోజరాజు మాట్లాడుతూ తొలుత నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మండపం వద్ద నిర్వాహకులు వాలంటీర్లను నియమించుకుని మండపం వదనద వాహనాలను క్రమ పద్ధతిలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. మండపం జనసంచారం ఉన్న స్థలాల్లో, అలాగే రోడ్డుపైన ఉన్నపుడు అటువంటి స్థలంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇరుకైన గల్లీలో మండపాల వద్ద ట్రాఫిక్ అంతరాయం కలగకుండా మండపం ఏర్పాటు చేయాలన్నారు. నవరాత్రుల్లో ప్రత్యేకగా అన్నదానం చేసే రోజుల్లో నిర్వాహకులకు వారి వాలంటీర్లతో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని, అన్నదానం అనంతరం వాడిన ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు రహదారిపైన వేయకుండా చెత్తకుండీల్లో వేసే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గణపతి మండపాల వద్ద నిర్వహించనున్న కార్యక్రమాల్లో భాగంగా మ్యూజికల్ కల్చరల్ కార్యక్రమాలు రోడ్డుపై నిర్వహించకుండా, భక్తులు తమ వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోఆవలన్నారు. కల్చరల్ ప్రోగ్రాం జరుగుతున్న సమయంలో మండల నిర్వాహకులు లోకల్ పోలీసులకు తప్పక సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ వెంకన్న, ఎస్ఐ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు



**ఖానాపురం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన యువకుడిని ప్రాణాలు పోలీసులు కాపాడిన సంఘటన శనివారం మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన సింగం మధుకర్ అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడినట్లు విషయం తెలిసిన వెంటనే ఎస్సై బి మాధవ్ గౌడ్ అందుబాటులో లేనప్పటికీ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మధుకర్ ఉన్న ప్రదేశాన్ని గుర్తించి, తమ సిబ్బందినీ పంపించి అశోక్ గనర్ గ్రామ శివారులో ఆత్మహత్యకు పాల్పడిన యువకుడిని వెంటనే హుటాహుటీన హాస్పిటల్‌కు తరలించి, చికిత్స అందించి అతని ప్రాణాలు కాపాడారు. విషయం తెలుసుకున్న మండల ప్రజలు ఎస్సైకి, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# బీసిలకు బిజెపిలోనే సముచిత స్థానం దక్కుతుంది

## అధికశాతం బీసీలకు సీట్లుఇచ్చిన ఘనత బిజెపిదే
## తెలంగాణాలోనూ అదే పద్దతిని కొనసాగిస్తుంది
## బీసీలు ఏకతాటి పైకి వస్తేనే రాజకీయంగా బలపడుతం
## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ పాలనలోనే బీసీలకు సముచిత న్యాయం జరుగుతుందని బీసీలకు అధిక సీట్లు ఇచ్చిన ఘనత బీజేపీకే దక్కుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. శనివారం ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కోవా లక్ష్మణ్ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు వరంగల్ తూర్పులో ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ అధ్యక్షతన వరంగల్ కాశిబుగ్గలో దేశ ప్రధాని గౌరవ నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ అభిషేక కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు అధ్యక్షులు 18 కులసంఘ నాయకులు పాల్గొని నరేంద్ర మోదీ చిత్రటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా చేతి వృత్తులు, సాంప్రదాయ కళలతో జీవనం కొనసాగిస్తున్న వివిధ కులాలకు కేంద్ర ప్రభుత్వం పి.ఎం విశ్వకర్మ యోజన పథకం ప్రవేశ పెట్టిందని అన్నారు. 18 కులాలకు చేయూతను ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 13000వేల కోట్ల నిధులు కేటాయించిందని అన్నారు. ఈ పథకం ద్వారా మొదటి విడతలో ఒక లక్ష, రెండో విడత 2 లక్షల వరకు రుణ మద్దతు అలాగే స్కిల్ అప్ డేషన్, టూల్కిట్ ఇన్సెంటివ్, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. ఇలా సబ్బండ బీసీ వర్గాలకు చేయూతను ఇస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు రాజకీయ అవకాశాలు నరేంద్ర మోదీ పాలనలోనే సాధ్యం అయ్యిందని అన్నారు. కెసిఆర్ పాలనలో పథకాలు ఉద్యోగాలు, అభివృద్ధి అంతా పేపర్లో ప్రాచారానికే పరిమితం అయ్యిందని హేద్దేవా చేశారు. బీసీలకు అరకోర అవకాశాలు కల్పించి కుటుంబంలో ప్రతీ ఒక్కరికి, ఉన్నత వర్గాలకు పెద్దపీట వేసిన ఘనత కెసిఆర్ దక్కుతుందని అన్నారు. బిజెపిలో చాయ్ వాలా ప్రధాన మంత్రి



అయ్యాడు, కార్యాలయం ఇంచార్జీలు కేంద్ర రాష్ట్ర మంత్రులు అయ్యారని అది బిజెపి గొప్పతనం అని చెప్పారు. అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు పనిచేసుకుంటూ పోవాలని పదవులు అధికారాలు సముచిత గౌరవ మద్యాదలు వాటికి అవ్వే వస్తాయని అన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ బీసీల అభివృద్ధికి ఇంకా ఎంతో కృషి పోరాటం చేయాలనీ బీసీల గౌరవాన్ని పెంపోందించాలని జిల్లా నాయకత్వం వెంట ఉంటుందని తెలిపారు. ఊరికో నలుగురు బాగు పడాలంటే బిఆరెస్‌కు ఓటు వేయాలని ఇంటికొక్కరైనా బాగుపడాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలు చేతి వృత్తి సంఘాల నాయకులు జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబిల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీటూరి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, కనకుంట్ల రంజిత్, జిల్లా కోశాధికారి డా.వన్నాల వెంకటరమణ, వరంగల్ తూర్పు నాయకులు గంట రవి కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి భైరి శ్యాం సుందర్, ఐటి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, గట్టికొప్పుల రాంబాబు, వడ్డెమాన కొట తిరుపతి, కొల్లూరి యోగానంద్, కొత్తపెల్లి రాజేష్, శ్రీ రామోజు మోహన చారి, స్వర్ణ, పొనుగోటి జక్కన్న, వోడ్డెపల్లి వీరన్న, రాయబారపు సంతోష్, సూత్రపు రవి, తాటికొండ రమణ, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ఇనుముల అరుణ్, శివ ప్రసాద్, కోమాకుల నాగరాజు, భైరి మురలీకృష్ణ, కోట సతీష్, అంకాల జనార్ధన్, ఎల్లబోయిన చంద్రమోహన్, కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బుట్టాయిగూడెంలో అత్యవసర మెగా వైద్యశిభిరం ఏర్పాటు

## వ్యాధిగ్రస్తులను పరీక్షించిన డీఎం అండ్ హెచ్‌వో అప్పయ్య



**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :**

కన్నాయిగూడెం పీహెచ్‌సీ పరిధిలోని బుట్టాయిగూడెం గ్రామంలో విషజ్వరాలు అదికంగా ఉండి ఇటీవల కుమ్మరి హేమలత (19) సికిల్‌సెల్ ఎనీమియాతో, కొండగొర్ల హేమలత కూతురు 6 నెలల పసికందు ఊపిరితిత్తుల నిమ్మోనియాతో చనిపోయారన్న విషయం తెలుసుకున్న డీఎం అండ్ హెచ్‌వో ఆలెం అప్పయ్య శనివారం గ్రామంలో అత్యవసర ప్రత్యేక మెగా వైద్యశిభిరం ఏర్పాటు చేయించి పర్యవేక్షించారు. అనంతరం సిబ్బందిని వెంటబెట్టుకుని గ్రామంలో వాడవాడలో ప్రతి ఆటి చుట్టూ పక్కల పరిసరాలను పరిశీలించగా, అక్కడక్కడా నీరు నిల్వ ఉండి, లార్వా ఉండడం గమనించారు. నిల్వ ఉన్న నీటిని పారపోయించారు. ప్రజలకు విషజ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలు ఏదైనా జబ్బుతో బాధపడినట్లుయితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికు చేరుకుని సరైన చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావిరి పద్మ, కార్యదర్శి ప్రవీణ్, వైద్యబృందం డీ.వై.డీఎం అండ్ హెచ్‌వో క్రాంతికుమార్, డా.అభినవ్, డా.సుమలత, డా.వరప్రసాద్, డా.గిరి, సీహెచ్‌వో దుర్గారావు, హెచ్ఈ సంపత్, ఎస్‌యూవో నర్సింగరావు, ఫార్మాసిస్టు స్వామి, హెచ్‌వీ వెంకటరమణ, హెల్త్ సూపర్‌వైజర్‌లు, అసిస్టెంట్‌లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## మట్టి వినాయకులే విఘ్నేశ్వరుడికి ప్రీతి
## రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



**హన్మకొండ, సెప్టెంబర్16, ప్రభాతవార్త**

మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉచిత మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడిని పూజించే ప్రక్రియలో భాగంగా రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను పూజించి ప్రజలు విఘ్నాల బారిన పడకూడదని ఉద్బోధించారు. యావత్ భారతదేశం అమితంగా ప్రేమించే వినాయకుడికి కూడా మట్టితో తయారు చేసిన ప్రతిమలే బాగా ఇష్టమని ఆయన పేరొ్కన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని 10వేల మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. కొద్దీ సంవత్సరాలుగా యావత్ ప్రపంచవ్యాప్తంగా పర్యావరణం అనే అంశం మీద ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిన దుర్భర పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆ చర్చలో మనం జరుపుకోబోయే వినాయక చవితి పర్వదినం ఉండడం బాధాకరమని ఆవేదన వ్యక్త పరిచారు. తెలంగాణ ప్రాంతంలో ఆదినుండి జరుపుకునే గ్రామదేవతల పండుగలు అన్ని కూడా ప్రకృతి కాపాడుకునేందుకేనని అందులో భాగంగా అయిన వినాయక చవితి మాత్రం రసాయనాల బారిన పడి ప్రకృతిని మలినం చేస్తుందన్నారు. మొక్కలు ఒక్కటి నాటడమే ప్రకృతిని పరిరక్షించడం కాదని ప్రకృతితో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవడం కూడా ప్రకృతి ధర్మమని ఆయన చెప్పారు. అందులో భాగంగానే గడిచిన ఐదు సంవత్సరాలల్లో వరంగల్ పశ్చిమలో మట్టి వినాయకుల ప్రతిమలను ప్రొత్సహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండి లెక్కింపు

## వివరాలు వెల్లడించిన ఆలయ ఈఓ అద్దంకి



**వేలేరు ,ప్రభాతవార్త:**

ప్రసిద్దిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం మల్లికుదుర్ల శివారులో ఉన్న గట్టు మల్లికార్జున స్వామి హుండీలను ఆలయం ఈఓ అద్దంకి నాగేశ్వరరావు, దేవాదాయ ధర్మాదాయ వరంగల్ డివిజన్ ఇన్స్పెక్టర్ జి.సంజీవరెడ్డి, అభివృద్ధి కమిటీ చైర్మన్ పేరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ. గత 165 రోజులకు సంబంధించిన 4హుండీలను లెక్కించగా, లక్ష 35వేల 4 వందల ఎనభై ఒక రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదల రాజిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరిత, ఆలయ ప్రధాన అద్యక్షులు వినయ్ శర్మ, మహేష్ శర్మ, ఆలయ సభ్యులు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహితమైన విగ్రహాలనే పూజిద్దాం

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మేయర్ గుండా సుధారాణి, కమిషనర్ రిజ్వాన్ బాషా

**పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త**

పర్యావరణహితమైన విగ్రహాలనే పూజిద్దామని నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వారు ముందుస్తుగా నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ హాల్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ గతంలో కమిషనర్‌గా పనిచేసిన నీతు ప్రసాద్ హాయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి సహకారంతో నగర వ్యాప్తంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయాలని సూచించడం జరిగిందని గుర్తు చేశారు. అదే పంథాను కొనసాగించడం జరుగుతుందని, మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అని, గతంలో ఎంతో ఇష్టంగా ఎప్పటికపుడు మట్టి విగ్రహాలను తయారు చేసుకునే వారిమని, ప్రస్తుతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసి వాటికి రంగులు అద్ది ఇనుమును వినియోగించి తయారు చేసిన విగ్రహాలను పూజించిన అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల చెరువులు కాలుష్యకాసారాలుగా మారుతున్నాయన్నారు. ప్రకృతి మనకు అందించిన వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అలాగే బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మలను తంగేడు, బీర, గునుగు లాంటి సహజ పువ్వులను వాడి తయారు చేయాలన్నారు. అలాంటి బతుకమ్మను తయారు చేసి పండుగ జరుపుకునే వారిని బల్దియా తరుపున పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తామని, సహజ పుష్పాలు నీటిని శుద్ధిచేసి పర్యావరణాన్ని కాపాడుతాయని మేయర్ అన్నారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ క్లే, ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలనుపూజించాలని బల్దియా తరుపున ప్రజలను కోరుతున్నామన్నారు. విషతుల్యమైన రంగులు వాడి తయారు చేసిన విగ్రహాల వలన ల చిన్న పిల్లలకు హాని కలుగుతుందని, గత రెండు సంవత్సరాల నుంచి డిజిటల్ పద్ధతిలో పండుగ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరుగుతుందన్నారు. ఆధునాతంగా యానిమేషన్, సమిలేషన్ పద్ధతిలో కూడా పండుగ జరుపుకోవచ్చని, దీని వల్ల పండుగ వాతావరణం ఏర్పడడంతో పాటు ఎక్కువ మందికి శుభాకాంక్షలు తెలియజేయవచ్చునని అన్నారు. సుప్రీం కోర్డు ఆదేశాలు, పిసిబి వారి నిబంధనల మేరకు పిఓపి వాడ వద్దని సూచించినా వినియోగించడం ఆక్షేపనీయమన్నారు. అనంతరం మత సామరస్యాన్ని దాటుతూ కమిషనర్, అదనపు కమిషనర్‌లకు మేయర్ వినాయక ప్రతిమలను అందజేయడంతో పాటు శానిటేషన్ సిబ్బందికి, ఆర్‌పిలకు అధికారులకు మేయర్, కమిషనర్‌లు సంయుక్తంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ కృష్ణారావు, సిఎంహెచ్ఓ డా.రాజేశ్, బయాలజిస్టు మాధవ రెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, టిపిఆర్ఓ రాజేష్ కుమార్ గౌడ్, డిసిపి ప్రకాశ్ రెడ్డి, ఇఇలు, ఎసిపిలు తదితరులు పాల్గొన్నారు.





# గణేష్ మండపాలకు విద్యుత్ అనుమతులు తప్పనిసరి

## నడికూడ ఏఈ విశ్వప్రసాద్

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండల పరిదిలో నిర్వహించే గణేష్ ఉత్సవాల కోసం ఏర్పాటు చేస్తున్న మండపాలలో విద్యుత్ వినియోగాలకు విద్యుత్ అధికారుల అనుమతులు తప్పనిసరి అని నడికూడ ఏఈ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండపాలలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన వైర్లను, స్విచ్‌బోర్డులను వినియోగించాలని ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనుమతులు లేకుండా విద్యుత్ వైర్లకు కొక్కాలు తగిలించి విద్యుత్ వాడకూడదని, నిర్వహకులు మండపాల విద్యుత్ వినియోగాలకు ఏఈకి ధరఖాస్తు చేసుకొని తగు ఫీజు చెల్లించి అనుమతులు పొందాలని తెలిపారు. అనుమతులకు నడికూడ మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని నడికూడ ఏఈ విశ్వప్రసాద్ నిర్వాహకులకు సూచించారు.

# కౌకొండలో జాతీయ పోషకాహార మాసోత్సవాలు



**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలం కౌకొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో జాతీయ పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల రమేష్, ఎంపిటిసి మేకల సతీష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గర్బిణీలకు, బాలింతలకు, పిల్లలకు, తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అందుబాటులో ఉన్న ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, మిల్లెట్లు రోజూ వారి ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. పోషకాహార లోపం లేకుండా ప్రతి ఒక్క కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని వారు తెలియజేశారు. అలాగే పోషణ్ ప్రతిజ్ఞ, పోషణ్ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్బిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, ఏఎన్ఎమ్‌లు, ఆశాలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, పాల్గొన్నారు.

# తూర్పు నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

## విమర్శకులకు అభివృద్ధితోనే సమాధానమిస్తాం

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 35వ డివిజన్‌లో సందర్శనలో భాగంగా శనివారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్‌తో కలిసి అన్ని శాఖల అధికారులతో గణేష్‌నగర్ కాలనీలో ముందుగా వినాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎదురుగా ఉన్న డాన్ బాస్కోలోని పిల్లలకు పండ్లు పంచిపెట్టారు గణేష్ కాలనీ, పుప్పాల గుట్టలో గల్లిగల్లీలో పర్యటించారు. ఆయనకు స్థానిక ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మమేకమం అవుతూ కాలనీలో ఉన్న సమస్యల పట్ల వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మమేకం అవుతూ కాలనీలో ఉన్న సమస్యల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు సిసిరోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని ఇప్పటికే నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్ నాయకత్వాన నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు దూసుకు పోతూ 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ అధికారులతో కలిసి డివిజన్‌లోని గణేష్ నగర్ కాలనీ పుప్పాలగుట్ట అలాగే డివిజన్‌లోని అన్ని ప్రాంతాలు తిరిగి ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రజలకు ఏ అవసరాలు ఉన్నాయి, వారికి ఏ మేర సహాయం చేసే వారు అభివృద్ధి చెందుతారు వారి కాలనీ అభివృద్ధికి ఏవిధంగా తోడ్పాటు కావాలని అనేది ప్రజల నుంచి వారి స్పందన స్వీకరిస్తూ ప్రభుత్వ అందించే పథకాలైన పెన్షన్, గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూం, బిసి బంధు, దళిత బంధు, మరియు ఇతర పథకాలలో ప్రజలకు లబ్ది చేకూరే విధంగా ఎవరికి ఏ అవసరాలు ఉన్నాయనేది స్వయంగా తానే అడిగి తెలుసుకుని అధికారులకు తెలిపి నోటు చేసుకుంటున్నారని తెలిపారు. ఎక్కడైతే ప్రజలకు మంచినీటి సమస్య, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం చేయడం కోసం అధికారులతో కలిసి పర్యటిస్తున్నామని తెలిపారు. వాటిని నోట్ చేసుకుని పనులు పూర్తి చేస్తామని తెలిపారు. విమర్శకులకు తావులేకుండా వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్‌తో పాటు డివిజన్ ముఖ్య నాయకులు, స్థానిక పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ

**వరంగల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ పెరుకవాడలోని ఒక పేద కుటుంబానికి 50కిలోల బియ్యం సహాయం చేశారు. బిజెపి తరుపున కార్పొరేటర్‌గా కాంటెస్ట్ చేసానని డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన తనక సాధ్యమైనంత పరిధిలో సహాయ సహాకారాలు అందిస్తానని బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దం నరేష్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, శ్రీనివాస్, రాజేష్ ఉపాధ్యాయ, నాగరాజు గౌడ్, దేవరాజు, మాధవ్ పాల్గొన్నారు.

# భక్తికి కృతజ్ఞతకు నిదర్శనమే మేరీ మట్టీ మేరీ దేశ్

## నగర ప్రజలనుండి వస్తున్న ఆశేష స్పందన

## స్మృతి వనానికి ప్రతీ ఒక్కరూ భగస్వాములు కావాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**

భారతదేశ ప్రధాని గౌరవ నరేంద్ర మోదీ అమరుల స్మృతివనం కోసం ప్రతిష్టత్యాకంగా నిర్మించ తలపెట్టిన మేరీ మేట్టీ మేరీ దేశ్ కార్యక్రమానికి నగర ప్రజల నుండీ మంచి స్పందన వస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు నియోజకవర్గం కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. శనివారం మేరీ మట్టీ మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా పోచమ్మ మోదాన్ నెహ్రూ యువ కేంద్రం వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉత్పవంకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, సినియర్ బిజెపి రాష్ట్ర నాయకులు ఆకారపు మోహన్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లుడుతూ దేశం కోసం మట్టి కోసం అమరుల త్యాగాలు చిరస్మర నియం అన్నారు. ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలిచే నెహ్రూ యువ కేంద్రం సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందని హర్శం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహకరించిన నెహ్రూ యువ కేంద్రం సభ్యులకు కాలనీ ప్రజలకు, పంచాయతీరాజ్ సీఆర్పీఎఫ్ శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటరీలు రాకేష్, భరత్, అక్షయ్, అరుణ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త



# జాతీయ సమైక్యత దినోత్సవం ఏర్పాట్లపై సమావేశం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

శనివారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య కలెక్టర్ చాంబర్‌లో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు(ఆదివారం) ఉదయం 9గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జాతీయ జెండా ఆవిష్కరణ చేయనున్నారని, అనంతరం గౌరవ వందనం స్వీకరించి అభివృద్ధి పథకాలపై ప్రసంగిస్తారని, తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, చైర్మన్లు, స్వతంత్ర సమరయోధులు, పురప్రముఖులు తదితరులు హాజరవుతారన్నారు. అందుకు తగిన విధంగా సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, డీఏవో వినోద్‌కుమార్, డీఈవో రాము, డీవీహెచ్‌వో డాక్టర్ మనోహర్, డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రశాంత్, ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు రవీందర్, కొర్నెలియస్, పీఆర్ ఈఈ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ రజిత, విజయడైరీ డీడీ ధనరాజ్, ఈడీఎం దుర్గారావు, సంబంధిత అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్ పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్ పూర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులలో భాగంగా రాఘవాపూర్, మీదికొండ, మోడల్ కాలనీలో నేటి ఆదివారం ఉదయం 10గంటల నుంచి 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ పులిచంద్రమోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## పాడెమోసి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



కొడ్వటూరు గ్రామానికిచెందిన రిటైర్డు ప్రధానోపాధ్యాయులు గ్రామ రైతు సమన్వయ కమితి కోఆర్డినేటర్ చాడగొండ నర్సిరెడ్డి తల్లి లక్ష్మీ శనివారం మృతిచెందగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అంత్యక్రియలకు హాజరై పాడేమోసి సంతాపం తెలియచేశారు. రిటైర్డు ప్రధానోపాధ్యాయులు తల్లి అంత్యక్రియల కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కొడ్వాటూరు గ్రామసర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తపాల సేవలపై అవగాహన సదస్సు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని ఉపతపాల కార్యాలయంలో అసిస్టెంట్‌పోస్టల్ సూప రింటెండెంట్ మూల రమాదేవి పోస్టాఫీసుల ద్వారా పొదుపు ఖాతాలు, ఇన్సూరెన్స్, సర్టిఫికెట్‌లపై వినియోగదారులకు అవగాహన కల్పించడానికి వచ్చే గురువారం సెప్టెంబరు 21తేదీన డాక్ కమ్యునిటి డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను నిర్వహించుతున్నారు. ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట గ్రామ ప్రజలు అందరు వినియోగదారులందరు విచ్చేసి ఈ అవగాహన సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## నూతన దుర్గాదేవి ఆలయానికి విరాళం అందచేత

*తరిగొప్పుల, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో ఏర్పాటు చేస్తున్న నూతన దుర్గామాత ఆలయ నిర్మాణానికి పద్మశాలి కులసంఘం తరపున 33,500రూపాయలు గ్రామ సర్పంచ్ దామెర ప్రభుదాస్, ఉపసర్పంచ్ అంకం శ్రీనివాస్, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, వార్డుసభ్యులు పరమాని కొమురయ్య సమక్షంలో శనివారం రోజు అందచేశారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని కులాలు సహకరించి దుర్గామాత ఆశీస్సులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి గ్రామశాఖ అధ్యక్షుడు మచ్చ చిన్న యాదయ్య, ఉపాధ్యక్షుడు తలకొక్కుల రవి, మండల శాఖ అధ్యక్షుడు మచ్చ నిత్యానందం, అంకం సత్తయ్య, తలకొక్కుల వెంకటేశ్వర్లు, మడికొండ తిరుమలేష్, పాము సత్యనారాయణ, ఆవుల రాములు, పింగిలి ఇంద్రారెడ్డి, సుంకరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టివినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్‌కు ఆహ్వానం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



వినాయకచవితి రోజు ఉచితంగా పంపిణీచేసే మట్టివినాయక విగ్రహాలకు ముఖ్య అతిథిగా రావాలని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యకు ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్‌కుమార్ గుప్తా ఆధ్వర్యంలో కోరారు. ఈసందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ శివలింగయ్యను మర్యాదపూర్వకంగా కలిసి విగ్రహాల పంపిణీ క్యార్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజలకు మట్టివినాయక విగ్రహాలను పంపిణీ చేయాల్సిందిగా వారు కోరారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ జనగామ పట్టణ అధ్యక్షుడు రాముని శివుడు, సెక్రటరీ నల్లమధు, కల్చరల్ కమిటీ చైర్మన్ మంచన హరీష్ పాల్గొన్నారు.

**అవోపా, వనిత క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో వినాయకుల పంపిణీ..:**

జనగామ పట్టణంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద వినాయక చవితిని పురస్కరించుకుని ఈనెల 18న ఉదయం 7గంటలకు ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం కలదని నిర్వాహకులు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ తెలిపారు. నిర్వహణ లక్ష్మీగణపతి అమావస్య అన్నప్రసాద వితరణ సేవాసమితి అవోపా జనగామ జిల్లా, వనిత క్లబ్ గ్రేటర్ జనగామ ఆద్వర్యంలో నిర్వహించబడునని, మట్టి వినాయకులను పూజించి పర్యావరణం కాపాడుదామని తెలిపారు. కార్యక్రమంలో మాశెట్టి రవీందర్, శర్విరాల ఉపేందర్, చల్లోజు ఆంజనేయులు పాల్గొన్నారు.

## నేడు మట్టి గణపతుల పంపిణీ

*జనగామ టౌన్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*

పర్యావరణ పరిరక్షణ సంస్థ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొల్ల శరత్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని ఆర్‌టీసీ చౌరస్తా, పోలీస్‌కంట్రోల్‌రూమ్ ఆవరణలో నేడు( ఆదివారం) మట్టిగణపతుల ఉచిత పంపిణీ కార్యక్రమం జరుగుతుందని శరత్‌రెడ్డి తెలిపారు. పండుగలన్నీ పర్యావరణ హితంగా జరుపుకుందామని, భవిష్యత్ తరాలకు పర్యావరణాన్ని కానుకగా అందిద్దాం అని, మట్టిగణపతిని పూజించి భక్తిభావాన్ని చాటుదామన్నారు. కాలుష్యాన్ని వెదజల్లే కాలుష్యకారకాలైన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను పూజించకుండా మట్టిగణపతిలను పూజిద్దాం అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి చెలిమల్ల సాగర్, సభ్యులు వెంకటేశ్, వాసు, భరత్ తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయండి

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



డివిజన్‌కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డువద్ద బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని మార్కెట్ సెక్రటరీ జన్ను భాస్కర్ ఆర్‌టీసీ శాఖను కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి మార్కెట్‌కు ధాన్యం, పత్తిని తీసుకవచ్చే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వారి సౌకర్యార్థం బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని రైతులు కోరడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని త్వరలో పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వరంగల్ ఆర్‌టీసీ డీఎంకు లెటర్ ఇస్తామని తెలిపారు. అదేవిధంగా 79లక్షల నిధులతో మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు ప్రపోజల్ పంపించడం జరిగిందని, ఎస్టిమేషన్ కూడా తెప్పించడం జరిగిందన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ పైన చైర్మన్ చాంబర్ ఉంటుందని, పాలకవర్గ సమావేశం హాలు ఉంటుందని పేర్కొన్నారు. అలాగే రైతు విశ్రాంతి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని కార్యదర్శి తెలియచేశారు.

## జీపీ సిబ్బందిని మోసం చేస్తే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

*జఫర్‌గడ్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*

రాష్ట్రవ్యాప్తంగా 34రోజులపాటు జీపీ ఉద్యోగ కార్మికులు సమ్మెచేస్తే సమ్మె విరమిస్తే డిమాండ్లను పరిష్కరిస్తామని మంత్రి దయాకర్‌రావు, ప్రభుత్వం హామీ ఇచ్చి నెలరోజులు గడిచినా పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోవడం సిగ్గుచేటని జీపీ ఉద్యోగ కార్మిక సంఘాల జిల్లా చైర్మన్ రాపర్తిరాజు విమర్శించారు. శనివారం మండల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ధర్నా నిర్వమించి వివిధ డిమాండ్లతోకూడిన వినతిపత్రాన్ని సూపరింటెండెంట్‌కు అందచేశారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ వెంటనే జీపీ ఉద్యోగ కార్మికుల డిమాండ్లను పరిష్కరింఆచలని లేనిపక్షంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల 21న సమ్మె నోటీసు ఇస్తామని, 25వ తేదీలోపు సంతకాల సేకరణ చేపట్టి మూడురోజులు జిల్లాకేంద్రాలలో ధర్నా, దీక్షలు చేపడుతామన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే అక్టోబర్ 2నుంచి నిరవధికసమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో క్రాంతికుమార్, వివేక్‌సింగ్, మల్లేశం, భిక్షపతి, సారంగం, సోమయ్య, సులోచన, లక్ష్మీ, ప్రభ పాల్గొన్నారు.

## దిగజారుడు రాజకీయాలు మానాలి

*దేవరుప్పుల, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన వాల్‌పోస్టర్లను, కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోను గుర్తుతెలియని వ్యక్తులు చెడిపేసారని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఓయూ జేఏసీ కన్వీనర్ ఇప్ప పృధ్విరెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చూసి ఓర్వలేక ఈ పనిచేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మల్లారెడ్డి, నర్సయ్య, యాదగిరి, నర్సింహ, చంద్రయ్య పాల్గొన్నారు.

# జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉంది

**- జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము**

*జనగామ టౌన్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత బావితరాలైన విద్యార్థులపై ఆధారపడి ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము అన్నారు. శనివారం 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జనగామలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 80 ప్రాజెక్టులతో వివిధ పాఠశాలల విద్యార్థులు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా గౌసియాబేగం వ్యవహరించగా, కమిటీ సబునయలుగా నవీన్, హరిప్రసాద్, శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము హాజరై మాట్లాడుతూ నేడుపర్యావరణం కలుషితాలతో కాలుష్యం చెంది మానవ మనుగడకు పెనుముప్పుగా మారనున్నదని, ప్రకృతిలో ఏ జీవికి హాని కలిగినా మొత్తం మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని, జీవించు జీవించనివ్వు అనే విధంగా జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత భావితరాలైన విద్యార్థులపై ఆధారడి ఉందని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులు విద్యార్థులు చేసేలా ఉపాధ్యాయులు వారి ప్రతిభను వెలికి తీయాలని తెలిపారు. ఈసందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. సైన్స్ కాంగ్రెస్‌లో విజేతలుగా నిలిచిన ప్రాజెక్టుల వివరాలు ఇలా ఉన్నాయి. గర్ల్స్ చైల్డ్‌ఎడ్యుకేషన్ (కేజీబీ,జఫర్‌గడ్), అవర్ హోమ్ ఈజ్ అవర్ ఫార్మసీ( ఏకశిల హైస్కూల్), ఇంపాక్ట్ ఆఫ్ స్మార్ట్‌ఫోన్స్(గీతాంజలి హైస్కూల్), స్మార్ట్‌ఫోన్ అడిక్షన్(జడ్పీహెచ్ఎస్,సింగరాజుపల్లి), జిల్లా సీఎంఒ నర్సింహారావు, తోటరాజు, రమేష్, శ్రీధర్, రామరాజు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వార కళ్యాణము

*చిల్పూర్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలంలో శ్రీబుగులు వేంకటేశ్వరస్వామివారి వార కళ్యాణంను అర్చకులు వేదమంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని కన్నుల పండువగా తిలకించారు. వివిధ గ్రామల నుంచి పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం హైదరాబాద్ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్విఘ్నంగా విజయవంతంగా కొనసాగాలని వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం హన్మకొండ బాలసముద్రంకు చెందిన కనపర్తి అరుణ-సత్యనారాయణరావు అన్నప్రసాద వితరణ చేవారు. కార్యక్రమంలో ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి, శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, రమేష్, రాజశేఖర్, వీరన్న, విశాల్, భక్తులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

*కొడకండ్ల, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని జీపీ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని రాష్ట్ర బంజార శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో పలువురికి కళ్యాణలక్ష్మీ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, మండలపార్టీ ఉపాధ్యక్షుడు ఎండి.ఆసిఫ్, ఉపసర్పంచ్ రమేష్, నాయకులు దూలం సతీష్, కార్యదర్శి గంట శ్రీను పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని రామవరం గ్రామంలో పేదల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అనేక సంక్షమ పథకాలు అమలు చేస్తుందని మండలపార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ అన్నారు. మంత్రి దయాకర్‌రావు సహకారంతో లబ్ధిదారులు బొమ్మగాని వసంత, మౌనిక, వోర్స్ కవిత, నందిని, మచ్చ ఎల్లమ్మ, మమతలకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మందుల శిరీష మల్లేశ్, ఎంపీటీసీ చెంచు మణెమ్మ రాజిరెడ్డి, రైతుసేవా సహకార సంఘం వైస్‌చైర్మన్ మేటి సోమరాములు, ఉపసర్పంచ్ తండా రేణుక, అంజనేయులు, గ్రామపార్టీఅధ్యక్షులు యాకూబ్, నాయకులు శ్రీను పాల్గొన్నారు.



## పేదలకు సహాయం చేయడం అభినందనీయం

*పాలకుర్తి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



పేదలకు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ గ్రామస్తుల సహాయం చేయడం అభినందనీయమని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు టి.రవీందర్‌రావు, మాజీ కల్నల్ డాక్టర్ భిక్షపతి అన్నారు. మండలంలోని వావిలాల గ్రామంలో చిప్పల సోమక్క అనే ఒక పేద వితంతువుకు పూరిగుడిసె ఉండడంతో గంట రవీందర్, గ్రామస్తుల సహకారంతో దాదాపు రూ.1.30లక్షల విలువగల చిన్న ఇల్లును నిర్మించి శనివారం గృహ ప్రవేశం చేయించారు. ఈసందర్భంగా వారు హాజరై మాట్లాడుతూ తనకున్న దానిలో సమాజంలో అవసరం ఉన్న పేదవారికి సహాయం చేయడం మానవత్వం అన్నారు. మానవత్వం చూపడంలో గంట రవీందర్ ఎప్పుడు ముందుంటారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంట పద్మభాస్కర్, ఎంపీటీసీ నల్లపు మౌనిక అశోక్, ఉపసర్పంచ్ విజయరాజు, పాఠశాల హెచ్ఎంలు పోతుగంటి నర్సయ్య, తండ మల్లయ్య, గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, పాఠశాలల చైర్మన్లు శీల లింగయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

*లింగాలఘణపురం/ బచ్చన్నపేట, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*





మండలంలోని అన్ని గ్రామాలలో జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లలో వివరాలను నమోదు చేసుకుని అనుమతులు పొందాలని లింగాలఘణపురం, బచ్చన్నపేట ఎస్ఐలు బి.ప్రవీణ్, కె.సతీష్‌కుమార్ తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఊరూరా వాడవాడలోని ప్రధాన కూడళ్లలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆర్గనైజర్ పేరుతోపాటు ఫోన్‌నంబర్, గణేష్ విగ్రహాల ఎత్తు, నిమజ్జనం చేసే తేదీ, స్థలంను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని పోలీసులకు పూర్తి వివరాలను అందచేయాలని వారు సూచించారు. ప్రజల వద్దనుంచి బలవంతపు చందాలు వసూలు చేయరాదని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా వీలైనంత మేరకు కృత్రిమ రంగులు ఉపయోగించిన విగ్రహాలను కాకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని కోరారు.

## కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల్నె వెంకటమల్లయ్య**

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరుతూ ఈనెల 22న హైదరాబాద్‌లోని ఇందిరపార్కు వద్ద జరిగే కల్లుగీత కార్మికుల మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మండలపరిధిలోని శివునిపల్లి గ్రామంలో సంఘం ఆఫీసులో మండల అధ్యక్షులు మాచర్ల రఘురాములుగౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నె వెంకటమల్లయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదులక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. వారిసంక్షేమంకోసం ప్రభుత్వం ఐదువేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్‌చేశారు. ఇందిరపార్కు వద్దజరిగే మహాధర్నాకు గీతకారినమకులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో కేజీకెఎస్ జిల్లా కమిటీ సభ్యులు మాచర్ల రఘురాములు, పొన్నం రంజిత్, కత్తిశ్రీనివాస్, మాచర్ల భిక్షపతి, వడ్లకొండ నర్సయ్య, వంగ వేణు, వంగ సురేష్, బత్తిని శ్రీను, తాళ్లపల్లి బాబు, గట్టు వెంకటయ్య, ఆకుల శ్రీనివాస్, వీరగోని నారాయణ, రాజు, బత్తిని అబ్బసాయిలు, సుధాకర్, పులిస్వామి, అశోక్, ప్రభాకర్, ఎల్లయ్య పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికసంఘం మండలశాఖ అధ్యక్షుడిగా సురేష్

*పాలకుర్తి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*



భవన నిర్మాణ కార్మికసంఘం మండలశాఖ అధ్యక్షుడిగా మండలంలోని దర్దెపల్లి గ్రామానికిచెందిన ఘనపురం సురేష్‌ను ఎన్నుకున్నట్లు సంఘం ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు. నూతన కమిటీ అధ్యక్షుడుగా ఘణపురం సురేష్ గౌరవ అధ్యక్షుడిగా మామిండ్ల సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా కె.సుధాకర్, ఉపాధ్యక్షులుగా వెంకన్న, విజయ్, సత్తయ్య, రాజు, సహాయ కార్యదర్శిగా కర్రయ్య, కోశాధికారిగా పి.సోమయ్య, ప్రచార కార్యదర్శిగా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కత్తుల సీతారాములును ఎన్నుకున్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# తెలంగాణ విలీనంపై బిఆర్ఎస్, బీజేపి నాటకాలు

**సాముధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ**
**జాతీయ సమైక్యతా పేరిట బిఆర్ఎస్ డ్రామా**
**భూపాలపల్లిలో సీపిఐ భారీ ర్యాలీ, సభ**




భూపాలపల్లి, సెప్టెంబర్16, ప్రభాతవార్త
తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కపట నాటకాలు ఆడుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాముధ పోరాట వారోత్సవాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం భారీ ప్రదర్శన, సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ జాతీయ సమైక్యతా దినం పేరుతో బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేందుకే అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్‌బండ్‌పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలను పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, నాయకులు మోటపలుకుల రమేష్, సోతుకు ప్రవీణ్‌కుమార్, క్యాతరాజు సతీష్, కొరిమి సుగుణ, నేరేళ్ల జోసెప్, వేముల శ్రీకాంత్, శ్రీనివాస్, విజేందర్, రాంచందర్, పోషం, శ్రీనివాస్, సాభీర్, తిరుపతి, సుమలత, గోలి లావణ్య, వనిత, పొనగంటి లావణ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన కొంపెల్లి క్రాస్ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొంపెల్లి గ్రామానికి చెందిన జంగ సమ్మయ్య ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్లేందుకు కొంపెల్లి క్రాస్ వద్ద టర్న్ తీసుకుంటుండగా భూపాపల్లి నుంచి పరకాల వైపుకు వెళ్లే కారు ఢీకొంది. ఈ ఘటనలో సమ్మయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.కాగా, ఈ ఘటనలో ద్విచక్ర వాహనం, కారు ముందు భాగం ధ్వంసమయ్యాయి.

## ఐఎన్‌టియుసి నాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలి

కోల్‌బెల్ట్, సెప్టెంబర్16, ప్రభాతవార్త
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గంలోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే విజయభేరి భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు, ఐఎన్‌టియుసి నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచి ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య కోరారు. జిల్లా కేంద్రంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయభేరి బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అధినాయకులు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలతో పాటు ఇతర నాయకులు హాజరు అవుతున్న క్రమంలో విజయవంతం చేయటం కోసం కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

## విజయభేరీ సభకు భారీగా తరలి రావాలి

భూపాలపల్లి, సెప్టెంబర్16, ప్రభాతవార్త
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గంలోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే విజయభేరి భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయభేరి బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అధినాయకులు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలతో పాటు ఇతర నాయకులు హాజరు అవుతున్న క్రమంలో విజయవంతం చేయటం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూటి రాజేందర్, పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, నాయకులు వెంపటి భువన సుందర్, బట్టు కర్ణాకర్, బౌతు రాజేష్, కంచర్ల సదానందం, బొద్దు అశోక్, పొనగంటి శ్రీనివాస్, బౌతు రమేష్, బానోతు రాములు, గజ్జే విజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## కార్మిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

కోల్‌బెల్ట్, సెప్టెంబర్16, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో అపరిష్కృతంగా ఉన్న సింగరేణి కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. ఏరియాలోని కేటికే 1వ గనిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం గని మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేటికే 1వ గనిలో అనేక సమస్యలను కార్మికులు ఎదుర్కొంటున్నారని, కాలం చెల్లిన ఎస్‌డిఎల్ యంత్రాలను తొలగించి నూతన యంత్రాలను ప్రవేశపెట్టాలన్నారు. కార్మికులకు క్యాంటీన్‌లో టిఫిన్ సరిపోవటం లేదని, డిపెండెంట్ ఉద్యోగం కోసం వచ్చే కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా హాలు ఏర్పాటు చేయాలని, కార్మికులకు బూట్లు కొత్తవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ సహాయ కార్యదర్శి జి శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శి మాటేటి శ్రీనివాస్, నాయకులు రాజ్‌మహ్మద్, రాజయ్య, రాజారాం, చిప్ప నర్సయ్య, ఐలయ్య, సాంబశివరావు, దేవా, వసంత్, రాజయ్య, నవీన్, శ్రీనివాస్, రాజేశం, నాగార్జున, రాములు, శ్రీనివాస్, పాష, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో వరంగల్ విద్యార్థులు

**డి.వై.ఎస్.ఓ అశోక్ కుమార్**

వరంగల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:
ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన అండర్ 8,9,10 బాల బాలికల ఈత పోటీల్లో పాల్గొని స్వర్ణం రజతం కాంశ్యం పథకాలు సాధించారాని జిల్లా యువత స్పోర్ట్స్ అధికారి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈత లాంటి శిక్షణ స్పోర్ట్స్ కోణంలో చూడకూడదని పిల్లకు ఆరోగ్యం, సరైన ఆకృతి, ఎదుగుదల కోసం భవిష్యత్తులో ఉద్యోగ వృత్తికి ఉపయోగ పడుతుందని అన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన గడ్డకు దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకు వచ్చే అవకాశం కలుగుతుందని అన్నారు. డిస్టిక్ స్పోర్ట్స్ అతారిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శిక్షణ పొందిన పి.రామ్ చైతన్య, కె.ఉమా శర్వన్, ఎస్.ఏవా ఆదిద్య అండర్ 8,9,10 విభాగల్లో పాల్గొని విజయం సాధించారు. ఇందులో 9 బంగారు, 8రజతం, 1కాంశ్య పథకాలు సాధియించి ప్రతిభ కనబదించారు. విద్యార్థులకు కోచ్ నవీన్, శ్రీకాంత్ నాయక్‌లను డి.వై.ఎస్.ఓ, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## పెద్దబాయి తండా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

కొడకండ్ల, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :



మండలంలో పెద్దబాయి తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని శనివారం మండల అధ్యక్షుడు ధరావత్‌సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో సురేష్‌నాయక్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు నూతన గ్రామ కమిటీని నియమించడం జరిగిందని కాంగ్రెస్‌పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకరావాలని ప్రతీ కార్యకర్త సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రామ పార్టీ అధ్యక్షులుగా వాంకుడుతో భిక్షపతి, ఉపాధ్యక్షులుగా వాంకుడోతు బాలు, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోతు ఏష, కోశాధికారిగా వాంకుడోతు, సహాయ కార్యదర్శిగా సురేందర్, కిసాన్‌సెల్ అధ్యక్షులుగా వాంకుడోతు పంజా గ్రామ మహిళ అధ్యక్షురాలుగా వాంకుడోతు కౌసల్య, గ్రామ ఎస్టీసెల్ అధ్యక్షులుగా వాంకుడోతు భాస్కర్, గ్రామ యూత్ అధ్యక్షులుగా వాంకుడోతు సీను, యూత్ ప్రధాన కార్యదర్శిగా వాంకుడోతు సుధాకర్‌ను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో సోమనర్సయ్య, రవీందర్, భిక్షపతి, శ్రీనివాసు, జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కడియంను కలిసిన మండలనాయకులు

చిల్పూర్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :
ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా కడియంను స్వగృహంలో చిల్పూర్ మండలం ఎంపీపీ సరిత బాలరాజు ఆధ్వర్యంలో ఎంపీటీసీ మునిపల్లె సుధాకర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో కృష్ణాజిగూడెంఎంపీటీసీ సాదం నర్సింహులు, మండల నాయకులు పొన్నం శ్రీనివాసులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ సెంటర్‌లను కొనసాగించాలి

**- మహబూబాబాద్ సిడిపివో డెబోరా**

మహబూబాబాద్, ప్రభాతవార్త

జిల్లావ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గత వారం రోజులుగా సమ్మె చేస్తుండడంతో అంగన్వాడి సెంటర్‌లు ఎక్కడివక్కడే స్థభించాయని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిడిపివో డెబోరా, మున్సిపల్ అధికారులు పోలీసుల సమక్షంలో శనివారం సెంటర్‌ల తాళాల పగులగొట్టి అంగన్వాడీ సెంటర్‌లను కొనసాగించారు. ఈ సందర్భంగా సిడిపివో డెబోరా మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అదేవిధంగా గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేసే బాధ్యత ప్రభుత్వంపై



ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తిరిగి అంగన్వాడీ సెంటర్‌లను కొనసాగించ నున్నట్లు తెలిపారు. జిల్లాలో ఒక యూనియన్‌కు సంబందించినవారు మాత్రమే సమ్మెలో పాల్గొం టు న్నారని వారి స్థానంలో ఇతర సెంటర్‌ల టీచర్‌లతో అంగన్వాడి సెంటర్‌లను యదావిధిగా కొనసాగిస్తామన్నారు. అంగన్వాడీ సెంటర్‌లలో ఉన్న స్టాక్‌ను రిజిస్టర్‌లో నమోదు చేసుకొని రేపటి నుండి తిరిగి ప్రారంభమవుతాయన్నారు. చిన్నారులు, గర్భిణీ స్త్రీలు యదావిదిగా అంగన్వాడీ సెంటర్‌కు రావాలని ఆమె సూచించారు. కాగా అంగన్వాడీ సెంటర్‌ల తాళాలు పగులగొట్టే సమయంలో టీచర్‌ల, ఆయాల బంధువులు అక్కడకు చేరుకొని అడ్డుకున్నారు. దీంతో కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో పోలీస్‌ల సహాయంతో మున్సిపాలిటి పరిధిలో అన్ని అంగన్వాడీ సెంటర్‌ల తాళాలు పగులగొట్టి సెంటర్‌లను పునప్రారంభం చేయడం జరిగిందన్నారు. ఆమె వెంట అంగన్వాడి సూపర్‌వైజర్ ఉష, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను ఉపయెగించాలి

**-మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్16, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణను కాపాడడంలో భాగంగా శనివారం పట్టణంలోని నెహ్రూసెంటర్‌లో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి మట్టివినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18న జరిగే వినాయక చవితో రోజున ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను నిలబెట్టాలని సూచించారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించాలంటే మట్టి వినాయక



విగ్రహాలే మేలు అని అన్నారు. రసాయనాలతో తయారుచేసే విగ్రహాల వాడడం వలన వాతావరణ కాలుష్యం దెబ్బతింటుందని అదేవిధంగా చెరువుల్లో నిమజ్జనం చేయడం వలన నీరు కలుషితమై అందులో ఉండే జీవరాసులకు హాని కలుగుతుందన్నారు. ఆ నీరు పంటపొలాలకు చేరగా పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. మానవులు చెరువుల్లో దిగిన సమయంలో వారికి కూడా కొంతమేర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు.

అదేవిధంగా వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న జన్మదినం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కేక్ కట్‌చేపించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిక్షణం ప్రజల సమస్యల పట్ల పోరాడే వ్యక్తి వెంకన్న అని అతను నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవిస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కర్పూరపు పద్మ, డిఈ ఉపేందర్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఏఈ సుభాష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, శానిటైజర్‌ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, మెప్మా, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి

మహబూబాబాద్ టౌన్, ప్రభాతవార్త

గత వారం రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడి టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్, అంగన్వాడీ జెఎసి నాయకురాలు స్నేహబిందు, ఎల్లారీశ్వరిలు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టి ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ.. అంగన్వాడి సమ్మెపై ప్రభుత్వం స్పందించి సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. అంగన్వాడీ టీచర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26వేలు చెల్లించాలాన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్ కింద టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు చెల్లించాలన్నారు. రూ.20లక్షల ప్రమాధభీమా సౌకర్యం కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. మీ సమస్యలను రాష్ట్ర మంత్రి, సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల నాగన్న, వెలుగు శ్రావణ్, హర్ష, వికాస్‌పాల్, లక్ష్మినర్సమ్మ, తిరుపతమ్మ, మంగ, హైమావతి, వీరలక్ష్మి, అనిత, కవిత, సౌమ్య, ఆండాలు, మరియా, జ్యోతి, శివకుమారి, భారతమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య హక్కుల కోసం ఉద్యమిద్దాం

కురవి, సెప్టెంబర్16, ప్రభాతవార్త



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజాస్వామ్య హక్కుల కోసం ఉద్యమించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలువునిచ్చారు. మండలకేంద్రంలో శనివారం అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి అరుణపతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. భూస్వామ్య, పెత్తందార్ల వర్గాల ఆగడాలకు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటంలో సుమారు 4వేల మంది వీరమరణం పొందారన్నారు. ఆనాటి స్మృతులను మరువక ముందే చరిత్రకు మసిపూసి మారేడుకాయ చేసే బిజెపి మతోన్మాద శక్తులను ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరి నాగేశ్వర్‌రావు, పొగుల శ్రీనివాస్‌గౌడ్, బుర్ర సమ్మయ్య, వెంకన్న, దూదికట్ల సారయ్య, బుడమ వెంకన్న, కృష్ణ, వెంకన్న, వీరన్న, గట్టయ్య, ఉమ, అచ్చమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

కురవి, సెప్టెంబర్16, ప్రభాతవార్త

అంగన్వాడీ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెలో పాల్గొన్న అంగన్వాడి టీచర్లుకు శనివారం సంఘం తరుపున సంఘీభావం తెలిపారు. అంగన్వాడీలను చర్చలకు పిలిపించి వారి సమస్యలన్నింటిని పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున్, సీతారామయ్య, మహేష్, ఉప్పలయ్య, వీరన్న, వెంకన్న, మోహన్‌రావు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

మహబూబాబాద్, సెప్టెంబర్16, ప్రభాతవార్త

18న వినాయక చవితి సందర్భంగా వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవు వస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ పెర్కొన్నారు. ఆదివారం వారంతపు సెలవు, 18న వినాయక చవితి, 19న వ్యాపారస్థుల కోరిక మేరకు సెలవు ప్రకటించడంతో వరుసగా మార్కెట్‌యార్డుకు వరుసగా మూడురోజులు సెలవు వస్తున్నట్లు తెలిపారు. తిరిగి 20న మార్కెట్ పునప్రారంభం అవుతుందని ఆయన పెర్కొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఎస్పిని కలసిన గుగులోతు కిషన్‌నాయక్

మహబూబాబాద్, సెప్టెంబర్16, ప్రభాతవార్త



ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పి చంద్రమోహన్‌ను గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సి, ఎస్టి వర్గానికి చెందిన వారు అధికంగా ఉన్నారని ఎస్సి, ఎస్టి చట్టాలను పకడ్భందీగా అమలు పరుచాలని కోరారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి సత్వర న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## ప్రతి ఒక్కరు ఓటుహక్కు పొందాలి



మహబూబాబాద్, సెప్టెంబర్16, ప్రభాతవార్త

ఒటు హక్కు పొందడం ఒక బాధ్యతగా గుర్తిస్తూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటుహక్కును పొందాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. శనివారం ఐడిఓసి ఆవరణలో ఓటరుజాబితా అవగాహనలో భాగంగా స్వయం సహాయక సంఘ మహిళలు భారిఎత్తున వేసిన రంగవల్లులను తిలకించి వారిని అభినందించారు. అర్హులైన అందరితో ఓటు హక్కు పొందే విధంగా అవగాహన పరుచాలన్నారు. అనంతరం రంగవల్లులు వేసిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సన్యాసయ్య, వెంకట్, నలిని నారాయణ, రవికుమార్, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

మరిపెడ, సెప్టెంబర్16, ప్రభాతవార్త



ఓటరు జాబితాను తప్పులు లేకుండా త్వరగా సిద్ధం చేయాలని తొర్రూరు ఆర్డివో నర్సింహరావు అధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా సరిచేయాలన్నారు. 18సంవత్సరాలు నిండిన యువతియువకులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఓటరుగా నమోదుచేసే బాధ్యత ఆయా బిఎల్‌ఓలపై ఉందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జరుగబోయే ఎన్నికలను సజావుగా నిర్వహించే విధంగా సహకరించాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారు సైదులు, వివిధ ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో తండాల రోడ్లకు మహర్ధశ

కురవి, సెప్టెంబర్16, ప్రభాతవార్త

రాష్ట్ర బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మారుమూల గిరిజన తండాల రోడ్లకు మహర్ధశ పట్టిందని కురవి జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మంత్రి సత్యవతిరాథోడ్ ఐటిడిఏ నిధుల నుండి మంజూరైన రూ.1కోటి 50లక్షలతో పిల్లిగుండ్ల తండా నుండి గుండ్రాతిమడుగు గ్రామం వరకు బిటి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లగుండ్ల తండా వాసుల చిరకాల కోరిక నేటితో నెరవేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, బారాస నాయకులు అనిల్‌రెడ్డి, రంజాన్, రవీందర్‌రెడ్డి, పత్తి వెంకన్న, మల్లేష్, రాజు, లక్ష్మణ్, ఉపేందర్, లచ్చయ్య, వీరభద్రం, సోమ్లు, వీరన్న, బిక్కు, దండియా తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఎర్రబెల్లి ట్రస్ట్

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

తొర్రూరు, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త)

రాజకీయాలకు అతీతంగా తాము, తాను స్థాపించిన ఎర్రబెల్లి ట్రస్ట్ రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం స్థానిక విశ్రాంతి భవనంలో పలువురికి ఉచిత లెర్నింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ తన వద్ద డబ్బులు లేనప్పటికి పలువురి స్నేహితుల సహకారంతో పాలకుర్తి నియోజక వర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉషాదయాకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎర్రబెల్లి ట్రస్ట్ వైద్య ఆరోగ్య శిబిరాలతో పాటు కరోనా కష్ట కాలంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, ఉచిత శిక్షణ తో పాటు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ, జాతీయ ఉపాధి హామీ కూలీలకు లంచ్‌బాక్స్‌ల పంపిణీ నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ శిక్షణ యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌ల వంటి పలు కార్యాక్రమాలను ట్రస్ట్ ద్వార దిగ్విజయంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎందులో లేదని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి సభ్యులు రామసహాయం కిషోర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## సొసైటీ చెరువుల్లో చేప పిల్లల పంపిణీ

నెల్లికుదురు, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రం మత్స్య శాఖ ద్వార 100శాతం రాయితీపై మత్స్య శాఖ సొసైటీ చెరువుల్లోకి చేపపిల్లలను పంపిణీ చేసినట్లు మత్స్య శాఖ జిల్లా అధికారి అల్లు నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ... మండల కేంద్రంలోని పులికుంటకు సమీపంలో ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో మండలంలోని 35 సొసైటీ చెరువులకు గాను లెక్కించిన ప్రకారం 35..40మిమి సైజుకల బొచ్చె, రవ్వ, బంగారు తీగ రకాల చేప పిల్లలు 1లక్షా26వేల కురివి మండల కేంద్రంలో, నెల్లికుదురు, పార్వతమ్మగూడెం, కాచికల్, చిన్నముప్పారం, ఆలేరు, శ్రీరామగిరి, మునిగలవీడు, నర్సింహులగూడెం, చిన్ననాగారం, మేచరాజుపెల్లి మత్స్య పారిశ్రామిక సంఘం చెరువులకు అయా సొసైటీ అధ్యక్షుల సమక్షంలో అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి పిఏసిఎస్ అధ్యక్షులు గుండా వెంకన్న, చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్‌లతోపాటు వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గీతకార్మికుల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

పెద్దవంగర, సెప్టెంబర్16, (ప్రభాతవార్త)



కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాకు సంబందించిన పోస్టర్‌ను సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న ఆవిష్కరించారు. అనంతరం సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై అనేకమంది గౌడన్నలు జీవిస్తున్నారని తాళ్ల ఎక్కే సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి చనిపోవడం, కాళ్లు చేతులు విరిగిపోవడం నిత్యం జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం స్పందించి సెఫ్టీ మోకులు ఇవ్వాలని, గీతకార్మికులకు ద్విచక్ర వాహనాలు అందించాలన్నారు. కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ నెల 22న హైద్రాబాద్‌లో జరిగే మహాధర్నాకు జిల్లా నలుమూలల నుండి గీత కార్మికులు తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొమ్మటి సోమయ్య, కొయ్యేటి యాకయ్య, సోమింద్రి, వెంకన్న, రాచకొండ వెంకన్న, అంజయ్య, హరీష్, సుదగాని యాకయ్య, గురువయ్య, యాకయ్య, రాయిపెల్లి యాకయ్య, అరవయ్య, శ్రీను, కమలాకర్ చంద్ర, మోగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్ ట్రాఫికింగ్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

జనగామ టౌన్, సెప్టెంబరు 16 (ప్రభాతవార్త) :

జిల్లా న్యాయసేవా అధికార సంస్థ జనగామ కోర్టు ఆధ్వర్యంలో శనివారం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ డి.రవీంద్రశర్మ ఆదేశాల మేరకు సీనియర్ సివిల్‌జడ్జి కం సెక్రటరి జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి సి.విక్రమ్ జనగామలోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ట్రాఫికింగ్ తదితర చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి కం సెక్రటరీ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి సి.విక్రమ్ మహిళల హక్కులు-బాధ్యతల గురించి వివరించారు. ముఖ్యంగా భారతదేశంలో ట్రాఫిక్ అండ్ కమర్షియల్ సెక్సువల్ ఎక్స్‌ప్లైస్ రెండోస్థానంలో ఉందని, అతిముఖ్యంగా మహిళలను బానిసలు చేస్తున్నారని తెలియచేశారు. మహిళలు సాయంత్రం 6గంటల నుంచి అతిజాగ్రత్తగా ఉండాలని, కొత్తపరిచయాలు ఏరూపంలో ఉన్నా ఉండవచ్చని తెలియచేశారు. కుటుంబం తప్ప ఇతర కొత్తవ్యక్తులతో పరిచయాలు, స్నేహాలు చేయవద్దని, అందరు జాగ్రత్తలు వహించాలని, కుటుంబానికి సమాజానికి మంచి పేరు తీసుకవచ్చి వారు అభివృద్ధి చెందాలన్నారు. అదేవిధంగా జిల్లాలో ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవా అధికార సంస్థ దృష్టికి తీసుకుని రావాలని తెలియచేశారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇట్టబోయిన జ్యోత్స్న తోపాటు ఎస్ఆర్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పరమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరెల పంపిణీ

పెద్దవంగర, సెప్టెంబర్16, (ప్రభాతవార్త)

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణను పూర్తిచేసుకున్న 200మంది మహిళలకు శనివారం ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు చీరెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈదురి రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరామ్‌జ్యోతిర్మయి, సర్పంచ్ లక్ష్మీరామచంద్రయ్య, ఎంపిటిసి ఎదునూరి శ్రీనివాస్, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, శ్రీరామ్‌సంజయ్, శ్రీరామ్ సుదీర్, బోనగిరి లింగమూర్తి, సుధాకర్, ట్రైనర్లు కన్నె స్వప్న, అనూష, అనపురం రాణి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను రెగ్యులర్ చేయాలి

పెద్దవంగర, సెప్టెంబర్16, (ప్రభాతవార్త)



అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గత వారం రోజులుగా సమ్మె చేస్తున్నంటు రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునిరెత్తనట్లు వ్యవహరిస్తుందని వెంటనే ప్రభుత్వం స్పందించి వారిని రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. శనివారం అంగన్వాడీల సమ్మె శిబిరానికి చేరుకొని వారికి మద్దతు తెలిపి పండ్లు, వాటర్‌బాటిల్స్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు ఆహర్నిషలు కృషిచేస్తున్నారని పనికి తగిన వేతనం చెల్లించాలన్నారు. వెంటనే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రూ.26వేల కనీస వేతనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, ప్రధాన కార్యదర్శి సైదులు, సతీష్, మెట్టు సౌజన్యనగేష్‌రెడ్డి, జగ్గునాయక్, అనపురం శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, కాలేరు కరుణాకర్, ఉప్పలయ్య, స్వామి, ఆవుల మహేష్, సమ్మయ్యగౌడ్, శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభను జయప్రదం చేయండి

నర్సింహులపేట, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)

నేడు హైద్రాబాద్ తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుగులోతు లలిత అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడుతూ... పార్టీకి చెందిన అతిరధ మహారధులు హాజరౌతున్న ఈ సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఎరువుల విక్రయం

ఇనుగుర్తి, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని కేసముద్రం పిఏసిఎస్‌శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....రైతులు నకిల ఎరువులను కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకుగాను సబ్సిడితో కూడిన ఎరువులను విక్రయించే ఈ విక్రయ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ దార్ల రాంమూర్తి, శోభన్‌బాబు, అరుణ, హరిచంద్, రామన్న, ఎంపిటీసి పింగిలి రజితశ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెట్‌బాల్‌లో వివేకావర్ధిని విద్యార్థుల ప్రతిభ

కేసముద్రం, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని శ్రీవివేకావర్ధిని పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనపర్చి జిల్లాకు 2వ స్థానం తీసుకొచ్చినట్లు పాఠశాల కరస్పాన్‌డెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిర్మల్ జిల్లాలో జరిగిన 6వ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో జిల్లా తరుపున తన పాఠశాల విద్యార్థులు గద్దల వరుణ్, బూరుగుల ప్రభాస్, సుమంత్, శ్రీరామ్‌లు పాల్గొని 2వ స్థానం తెచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలోతో పీఈటి లక్ష్మన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గిరిజన విద్యాసంస్థలను సందర్శించిన పీఓ

**గూడూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

గూడూరులోని గిరిజన సంక్షేమశాఖ బాలుర, బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అంకిత్ శనివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయుల, విద్యా ర్థుల హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. అందు బాటులో ఉన్న సిబ్బంది గురించి, విద్యా ర్థుల హాజరు గురించి ఇంచార్జి హెచ్‌ఎంలను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఎ-1 పరీక్ష ఫలితాల షీట్‌ను పరిశీలించి విద్యార్థుల పనితీరు తకు ్కవగా ఉండడంపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు. పెరుగుదల కొరకు తీసుకోవాల్సి న కార్యాచరణ గురించి చర్చించారు. ఎస్ఎస్‌సి విద్యార్థులతో మాట్లాడిన పిఓ కష్టపడి చదివి 10 జిపిఎ సాధించాలని కోరారు. కఠినమైన సబ్జెక్టులపై ధృష్టి పెట్టి వాటిపై పట్టు సాధించాలన్నారు. కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించి కంప్యూటర్లను క్రమ పద్దతిలో సక్రమంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని వార్డెన్లను ఆదేశించారు. కంప్యూటర్ తరగతులు నిర్వహించడానికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని కూడా ఆదే శించారు. ఆర్‌ఓఆర్ ప్లాంట్లను సక్రమంగా నిర్వ హించాలని, ఏదైనా సమస్య ఉంటే తమ ధృష్టికి తేవాలని కోరారు. వంట గదిని పరిశీలించిన పిఓ వంట మనుషులకు పలు సూచనలు చేసారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత విధిగా పాటించా లన్నారు. వంట గదిలో పారిశుద్య నిర్వహణ గురించి ప్రతి నిత్యం వార్డెన్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. వేడిగా ఉన్న ఆహార పదార్థాలను మాత్రమే విద్యార్థులకు వడ్డించాలన్నారు. అన్నం తయారు చేసేందుకు ఉపయోగిస్తున్న బియ్యం నాణ్యతను పిఓ పరిశీలించారు. జిసిసి ద్వారా సరఫరా



చేయని వస్తులను అవసరమైనప్పుడు బయట కొనుగోలు చేస్తున్నట్లు వార్డెన్లు పిఓ ధృష్టికి తెచ్చారు. స్టాకు రిజిష్టర్లు, కొనుగోలు, పంపిణి రిజిష్టర్లను ఈ సందర్భంగా పిఓ పరిశీలించి పలు సూచనలు చేసారు. ఆశ్రమోన్నత పాఠశాలల్లో ఎఎన్ఎంలు సక్రమంగా తమ విధులు నిర్వహించాలని, మందులు, పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. సమీప పిహెచ్‌సిల వైద్యాధి కారులతో మాట్లాడి శిబిరాల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. పిఓ వెంట గిరిజన సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# హక్కుపత్రాలున్న భూములకు పంట రుణాలు

### యూనియన్ బ్యాంక్ డిజిఎం సత్యం

**గూడూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

హక్కుపత్రాలు జారీ అయిన పోడు భూముల రైతులందరికీ యూనియన్ బ్యాంకు నుండి పంట రుణాలు అందజేస్తామని ఆ బ్యాంక్ వరంగల్ డిజిఎం పి సత్యం అన్నారు. మండలంలోని మట్టెవాడ గ్రామంలో శనివారం ఆ బ్యాంకు ఆధ్వర్యంలో మట్టెవాడ, ఊట్ల, సరస్వతినగర్, హనుమాన్‌తండా, పరికలతండా, కొంగరిగిద్ద, నేలవంచ గ్రామాల వాసులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లా డారు. తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిం చాలని దాని వల్ల బ్యాంకు ద్వారా ఇతర రుణాలు




పొందే అవకాశం కూడా లభిస్తుందని అన్నారు. మహిళా సంఘాలకు సంబంధించి తాము తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించిన వారికి ఒకో మహిళా సభ్యురాలికి గరిష్టంగా రూ.2 లక్షల వరకు రుణం పొందవచ్చన్నారు. సదస్సులో పాల్గొన్న జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గ్రామాలకు యూనియన్ బ్యాంకు సేవలను విస్తరించడంతో పాటు స్వయంగా గ్రామాలకు వచ్చి రైతులకు అవగాహన కలిగించడం హర్షణీయమన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేవిధంగా చూసి బ్యాంకుకు సహకరిస్తామని తెలిపారు. గూడూరు బ్రాంచి మేనేజర్ బన్సీలాల్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రంలోని బ్యాంకుకు రాలేని పరిస్థితిలో ఉన్న వారు బ్యాంకు సేవల కొరకు బ్యాంకు మిత్రల సాయం పొందవచ్చన్నారు. ఈ అవగాహన సదస్సులో ఉమ్మడి మట్టెవాడ గ్రామాల సర్పంచ్‌లు సంధ్య, జ్యోతి, రాజు, పిఎసిఎస్ డైరెక్టర్ రాజు, బ్యాంకు సిబ్బంది సాగర్, నవీన్, నర్సయ్య, లక్ష్మణ్, రాములు, భవాని, కళ్యాణ్ పాల్గొన్నారు.

## బాలుర హైస్కూల్‌లో పాఠశాల అసెంబ్లీ



**గూడూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

గూడూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల అసెంబ్లీ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అకడమిక్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు నిర్వహిస్తున్న రోజువారి కార్యక్రమాలను పరిశీలించారు. వార్తలు, సూక్తి సుధ, చరిత్రలో ఈరోజు, క్విజ్ ప్రశ్న, బాల సుధ లాంటి కార్యక్రమాల నిర్వహణను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి విద్యాసామర్థ్యాలు సాధించాలంటే ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని కోరారు. ఉపాధ్యాయులు ఇస్తున్న ప్రతి అసైన్‌మెంట్‌ను ఏరోజుకారోజు పూర్తి చేసుకోవాలన్నారు. ఉన్నతి శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు ఇచి ్చన విద్యా సామర్థ్యాలను ధృష్టిలో ఉంచుకొని 6 నుండి 9 తరగతుల వరకు విద్యాబోధన చేస్తూ 10 వ తరగతి విద్యార్థులకు లక్ష్య ప్రణాళిక ఆధారంగా బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కాంతారావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీలో చేరిక

**గూడూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని రాములుతండా గ్రామపంచాయతి పరిధిలో 20 కుటుంబాలు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి శనివారం కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ తెలిపారు. తండాకు చెందిన లాలు, వెంకన్న, శ్రీను, నరేష్, ధంజ్యా, భద్రు తదితరుల ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. కాగా గూడూరులోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించినట్లు రమేష్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామితో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి సభకు తరలిరండి

**గంగారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

టిపిసిసి నేతృత్వంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ విజయభేరి సభకు పార్టీ శ్రేణులు మండలం నుండి పెద్దెత్తున తరలి రవావాలని ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు కోరారు. ఈ సభకు ఎఐసిసి అధినేత్రి సోనియాగాంధీ హాజరు కానున్నారన్నారు. తెలంగాణ బిడ్డలుగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఆ తల్లి రుణం తీరు ్చకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కుతూ సభకు తరలిరావాలని కోరారు. ఈనెల 17న హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఈ విజయభేరి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపిపి తెలిపారు.

## ప్రభుత్వ విద్యార్థులచే మట్టి విగ్రహాల తయారీ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పం పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే గణపతి మట్టి విగ్రహాల తయారీ చేపట్టారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా పర్యావరణాన్ని కాపాడేందుకు పాఠశాల హెచ్‌ఎం జే ఉమారాణి ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి విగ్రహాల తయారీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ సాహజసిద్దంగా తొరికే మట్టిని వినియోగించి విగ్రహలు తయారు చేయడం ఎంతో మంచిదన్నారు. రంగుల విగ్రహాలు నీటిలో నిమజ్జనం చేస్తే నీరు కలుషితమై అనేక రోగాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఉమారాణి, ఉపాధ్యాయులు గొడుగు శ్రీనివాస్, కుంటపల్లి సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ ఉదయ్ కుమార్, వేముల మమత, కె మాధవి, జి సుందర్, టి మురళీ, పిఈటి రవీందర్, ఓ కృష్ణ, కె మోహన్ రావు, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.




## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**గూడూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా నిర్వాహకులు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని గూడూరు సిఐ ఫణిధర్ కోరారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వినాయక ఉత్సవాల నిర్వాహకులతో శనివారం స్థానిక పోలీస స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. అన్ని రకాల అనుమతులు పొందిన తర్వాతనే నిర్వాహకులు గ్రామాలలో మండపాలు ఏర్పాటు చేయాల న్నారు. విగ్రాహాలు పెట్టే స్థల యజమానుల నుండి అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద భక్తి భావంతో మాత్రమే కార్య క్రమాలు నిర్వహించాలని, ఎలాంటి ఘర్షణలు, గొడవలకు తావివ్వవద్దని అన్నారు. ఉత్సవాల నిర్వాహకులు పూర్తి వివరాలతో పోలీస్‌స్టేషనులో సమాచారం సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ రాణాప్రతాప్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేసిన పంచాయతి సిబ్బంది

**గూడూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**



వచ్చే నెల 2 నుండి తిరిగి సమ్మెకు దిగుతున్నట్లు మండలం లోని గ్రామపంచాయతీల సిబ్బంది శనివారం మండల పరిషత్ కార్యా లయంలో నోటీసు అందజేసారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు అప్పిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల 34 రోజుల పాటు సమ్మె కొనసాగించిన సిబ్బందితో చర్చలు జరిపిన పంచాయత్‌రాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు ఇచ్చిన హామీల మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసుకొని విధుల్లో చేరడం జరిగిందని, అయితే మాట ఇచ్చిన మంత్రి ఆ మాటను తప్పడంతో తిరిగి సెప్టెంబర్ 2 నుండి పంచాయతి సిబ్బంది నిరవధిక సమ్మెలోకి వెళ్లేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఇక నుండి తమ సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఎంపిడిఓ కార్యాలయ సూపరిండెంట్ కరణ్‌సింగ్‌కు పంచాయతి సిబ్బంది తమ సమ్మెనోటీసు అందజేసారు. కార్యక్రమంలో మండల నాయకులు బత్తుల వెంకన్న, మొయినొద్దీన్ పాల్గొన్నారు.

## గంగారంలో చింతన్ శివర్ అవగాహన సదస్సు

**గంగారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**



గంగారం మండల కేంద్రంలో శనివారం చింత న్‌శివర్ బ్లాక్‌స్థాయి అవగా హన సదస్సు నిర్వ హించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఎంపిపి సువ ర్ణపాక సరోజన జగ్గా రావు మాట్లాడుతూ పలు విషయాలను వివరించారు. విద్య, వైద్యం, నీటి వసతుల గురించి మాట్లాడారు. ప్రజా ప్రతినిధిలతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసి ఈసం రమసురేష్, వైస్ఎంపిపి ముడిగ వీరభద్రపోతయ్య, ఎంపిడిఓ అపర్ణ, ఎంపిఓ సత్యనారాయణ, వైద్యాధికారి ప్రత్యూష, సిడిపిఓ నిలోఫర్‌అజీ ్మ, ఎఇ పిఆర్ యశ్వంత్, నరేష్, హార్టికల్చర్ అధికారి విష్ణు, ఎమ్మీఓ శ్రీదేవి, ఎపిఎం శ్రీనివాస్, ఎఓ ఉదయ్, ఎపిఓ హరికృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2న ప్రారంభమయ్యే స్వచ్ఛతా హి సేవలో ప్రజలు భారీగా పాల్గొనండి

### తెలంగాణ రాష్ట్ర ప్రజలకి విజ్ఞప్తి చేసిన మంత్రి ఎర్రబెల్లి



పర్వతగిరి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

వచ్చే నెల అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా హి సేవలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలంగాణ రాష్ట్ర ప్రజలను కోరారు. వరంగల్ జిల్లా, పర్వతగిరి మండల కేంద్రంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నిర్వహించిన ర్యాలీని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా ప్రచారం ఈ సంవత్సరం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. చెత్త రహిత భారతదేశం కావడానికి ఈ కార్యక్రమం నాంది పలుకుతుంది అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని ముఖ్యమైన ప్రదేశాల నుండి చెత్తను తొలగించడం, చెత్తకుండీలు, పబ్లిక్ టాయిలెట్లు, ధలావోలు, వ్యర్థ రవాణా వాహనాలు, ఎంఆర్ఎఫ్‌లు మొదలైన అన్ని పారిశుద్ధ్య ఆస్తుల మరమ్మత్తులు, పెయింటింగ్, శుభ్రపరచడం మరియు బ్రాండింగ్ తదితర కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ హబ్‌గా నర్సంపేట

### జెట్ స్పీడ్‌లో నర్సంపేట మెడికల్ కళాశాల

### రూ.183 కోట్లు కేటాయిస్తూ జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

### ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు



నర్సంపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

నర్సంపేట అభివృద్ధిలో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో మునుపెన్నాడూ లేని అభివృద్ధి చేసి చూపిస్తున్నారు అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఇటీవల నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరైన విషయం తెలిసిందే, అనుమతులు సైతం మంజూరయ్యాయి. శనివారం తాజాగా మెడికల్ కళాశాలకు 183 కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తూ జీవో-162ను విడుదల చేసింది. తెలంగాణ ప్రభుత్వ త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభమై, వచ్చే నెలలో పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే 450 పడకల జిల్లా ఆసుపత్రి మరియు 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ పనులు పూర్తి కావస్తున్నాయి అని అన్నారు. నర్సంపేట పేదలకు మెరుగైన వైద్యం, పేద విద్యార్థులకు వైద్య విద్య అందనుందని అన్నారు.

**వైద్యరంగంలో కొత్త విప్లవం,, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు**

ఒకనాడు వైద్య విద్య రాజధానికు మాత్రమే పరిమితమయ్యేది. మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి పేదలకు వైద్య విద్యను చేరువ చేశారు కేసీఆర్. ఇంత గొప్ప అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మంత్రి కేటీఆర్‌కి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టీ హరీష్ రావుకి, సహకరించిన జిల్లా మంత్రులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలి



హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హన్మకొండ, సెప్టెంబర్16, ప్రభాతవార్త

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఈ నెల 19వ తేదీ వరకు ఓటరు నమోదు చేసుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అక్టోబర్ 1నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓటరు జాబితాను సంబందిత పోలింగ్ కేంద్రాలు తహశీల్దార్ కలెక్టర్‌కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో ఓటు హక్కును పరిశీలించుకోవాలని కోరారు. జాబితాలో పేరు లేనివారు సంబంధిత ఫారాలను పూరించి బూత్ స్థాయి అధికారులు, తహశీల్దార్ కార్యాలయాల్లో సమర్పించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ఓటు హక్కువినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఓటరు జాబితాలో తమ పేరు పరిశీలించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, తన పేరుతో పాటు కుటుంబ సభ్యుల పేర్లను సైతం జాబితాలో సరి చూసుకోవాలని తెలిపారు. కళాశాల స్థాయిలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లను చునావ్ పాఠశాలను, కళాశాలలో అంబాసిడర్లను నియమించామని తెలిపారు. కళాశాల స్థాయి నుండి ఎన్నికల నిర్వహణకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అర్హత గత ప్రతి యువత తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకొని నిర్భయంగా స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని : ఎర్రబెల్లి

### ఎస్టీల వర్గీకరణ చిచ్చుకు కాంగ్రెస్‌కుట్ర... గ్రామాలకు దీటుగా తండాల అభివృద్ధి



తొర్రూరు రూరల్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీల వర్గీకరణ చిచ్చుకు కుట్రపన్నుతున్న కాంగ్రెస్‌ను తెలంగాణలో తరిమికొట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం తండాబాటలో భాగంగా మండలంలోని పలు తండాల్లో పర్యటించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. తండాబాటలో మంత్రికి తండావాసులు, మహిళలు డప్పుచప్పుళ్లతో, నృత్యాలతో, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్నదమ్ముల్లా కలిసున్న ఎస్టీలను వర్గీకరణ పేరుతో వారి మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో తెలంగాణను అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌దే అన్నారు. మూడు గంటల కరెంట్ కావాలా.. మూడు పంటలకు కరెంట్ కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. గత పాలకులు ఎవరైనా ఇంతటి అభివృద్ధి చేశారా అని ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. విభజించి పాలించాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులను తండాలలో అడుగుపెట్టనివ్వొద్దన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముక్కుమోహం తెలియని వారు వస్తున్నారని ఎన్నికలు ముగియగానే వారు వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. మా తండాల్లో మా రాజ్యం అనేలా 3146తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేశారన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న సిఎం కేసీఆర్‌కు అండగా నిలువాల్సిన అవసరం గిరిజనులపై ఉందన్నారు. ఈ తండాబాట కార్యక్రమంలో జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్‌రావు, కిషోర్‌రెడ్డి, లింగాల వెంకటనారాయణగౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు సీతారాములు, నలమాస ప్రమోద్, శోభనయాకుబ్‌నాయక్, కాలునాయక్, శారదరమేష్‌నాయక్, రమేష్, యాకమ్మకిషన్, వివిధ తండాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా మండలంలోని పెద్దమంగ్యాతండాకు చెందిన సోమని వీరన్న, వెంకన్న, బోగ్యతండా, చీకటాయపాలెంకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆలకుంట్ల సైదులు, ఆలకుంట్ల మధు, సందీప్, షేక్ పాషా తదితరులు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కాలుష్యాన్ని నివారించేందుకు మట్టి విగ్రహాలనే నిలపాలి

### జిల్లా కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, సెప్టెంబర్16, ప్రభాతవార్త

పర్యావరణాన్ని పరిరక్షిస్తూ కాలుష్యాన్ని నివారించేందుకు గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులు మట్టి వినాయక విగ్రహాలనే నెలకొల్పాలని జిల్లా కలెక్టర్ శశాంక పిలుపునిచ్చారు. శనివారం ఐడిఓసిలోలోని బిసి సంక్షేమ సంఘం, పోల్యూషన్‌బోర్డుల సంయుక్త ఆధ్వర్యంలో గణేష్ మట్టి ప్రతిమ విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై కృషిచేయాలన్నారు. గణేష్ ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే వినియోగించేలా విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి నర్సింహస్వామి, సురేష్, సుభాష్, వెంకటరెడ్డి, వరలక్ష్మి, విగ్రహాలు తీసుకున్న వారిలో డియంసి విజయ, అధికారులు తదితరులు ఉన్నారు.

## కొత్త మండలాలతో పరిపాలన సౌలభ్యం

### తహసీల్దార్ కార్యాలయంను ప్రారంభించిన మంత్రి, ఎంఎల్ఎ, కలెక్టర్



రేగొండ, సెప్టెంబర్16, ప్రభాతవార్త

పరిపాలన సౌలభ్యం కోసం ప్రజలకు మెరుగైన పాలన అందించటం కోసం సీఎం కేసిఆర్ నూతనంగా రాష్ట్రంలో జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గోరికొత్తపల్లి నూతన మండలంను ప్రభుత్వం ఏర్పాటు చేయగా శనివారం కలెక్టర్ భవేష్‌మిశ్రా, ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణితో కలిసి తహసీల్దార్ కార్యాలయంను మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి, ఎంఎల్ఏ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా స్వయంపాలన అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో సీఎం కేసిఆర్ తండాలను సైతం గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. వినాయక చవితి కానుకగా గోరికొత్తపల్లి మండలంను ఇస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమంపై కేసిఆర్‌కు గొప్ప విజన్ ఉందని, ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అద్భుతమైన పథకాలను అమలు చేయటం జరుగుతుందని వెల్లడించారు. సీఎం కేసిఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ఆర్‌డిఓ రమాదేవి, అడిషినల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, తెరాస జిల్లా అధ్యక్షుడు గండ్ర జ్యోతి, ఎంపిపి పున్నం లక్ష్మి, జడ్పీటీసీ సాయిని విజయ, గ్రామ సర్పంచ్ సూదరబోయిన రజిత, ఎంపిటిసి హమీద్, మండల అధ్యక్షులు మటిక సంతోష్, గోరికొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు రఘుసాల తిరుపతి, నాయకులు మోడం ఉమేష్‌గౌడ్, మైస సుమలతభిక్షపతి, దండబోయిన సంతోష్, సందెల స్వప్నరాంబాబు, మారెపల్లి ఇంద్రబాపురెడ్డి, సాంబారి సాయికుమార్, పాతపెల్లి సంతోష్, నడిపెల్లి శ్రీనివాసరావు, నడిపెల్లి విజ్జన్‌రావు, కుసుంబ రజిత, బైకాని సదానందం, కానుగంటి లక్ష్మణ్, కానుగంటి శ్రీనివాస్, గంజి రజనీకాంత్, నిమ్మల రాజు తదితరులు పాల్గొన్నారు.